57416
57417

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

మే 16, 2010

కవి నిలయం
శ్రీకాకుళం

విప్లవ కేతనం
విజ్ఞాన సాగరం

హ్యాపీ బర్త్‌డే

(2010 మే 16 నుంచి
2010 మే 22 వరకు)

ఎం. శ్రీజ
5సం॥, మే-18
వరలక్ష్మి-మహేందర్
కాచిగూడ-హైదరాబాద్

కె. దీక్షిత
1సం॥, మే-21
మంజుల-దామోదర్‌రెడ్డి
మామిళ్లపల్లి-అనంతపురం

డి. సంజయ్
మే-18
శోభారాణి-సత్తిబాబు
రాజేంద్రనగర్-రాజమండ్రి

పి. జాహ్నవి
4సం॥, మే-19
నిర్మల-సురేష్‌రాజు
రాజమండ్రి

ఎన్. కావ్య
6సం॥, మే-21
ఉషారాణి-కృష్ణమోహన్‌రావు
ఏలూరు

యు. సంహిత
3సం॥, మే-17
శ్రీదేవి-సింహాచలం
కె ఎల్ పురం-విజయనగరం

డి. కళ్యాణ్
1సం॥, మే-19
శైలజ-విజయభాస్కర్
వైకుంఠపురం-ప్రకాశం

వ్రగడ రోషిణి
మే
భారతీదేవి-ప్రసాదరావు
విశాఖపట్నం

పి. శివకుమార్
1సం॥, మే-16
పుష్పలత-నాగరాజు
చెర్వుఅన్నారం-నల్లగొండ

ఎం.వి. రామ్‌ప్రకాష్
10సం॥, మే-17
సులోచన-శ్రీనివాసులు
త్రిపురాంతకం-ప్రకాశం

జె. భవ్య
4సం॥, మే-17
దుర్గ-శ్రీధర్
శాంతినగర్-విశాఖపట్నం

అశ్విని జయప్రకాష్
7సం॥, మే-20
సంధ్య-ఆంజనేయులు
పెద్దదర్పల్లి-మ॥నగర్

ఎన్. సమరసింహారెడ్డి
మే-16
నీలిమరెడ్డి-భీమార్జున్‌రెడ్డి
విద్యానగర్-నల్లగొండ

సి. యశస్వినందిని
1సం॥, మే-2009
శాంతి-సోమశేఖర్
మార్కాపురం-ప్రకాశం

ఎం. సుమగీతిక
2సం॥, మే-18
అరుణకుమారి-రవికుమార్
బాగ్‌లింగంపల్లి-హైదరాబాద్

సాయి శ్రీపాద్
9సం॥, మే-2001
విజయశంకర్
మ॥నగర్

ENTERED

మనలో మాట

'గౌరవ' హత్య

ఎవరైనా గౌరవప్రదంగా జీవించాలనే కోరుకుంటారు. మనుషులే కాదు కుక్కలూ, పిల్లులూ...బహుశా సమస్త జీవరాసి అలాగే కోరుకుంటుందేమో. పెంపుడు కుక్కను కేకేసి అదిలించండి. అది మొహం చిన్నబుచ్చుకొని అక్కడినుంచి వెళ్లిపోతుంది. బంధువులకు, పెద్దలకు ఉత్తరాలు రాసేప్పుడు కూడా మనసులో ఏమున్నా 'గౌరవనీయులైన' అని ఆరంభిస్తాం. గౌరవానికి గొప్ప ఫెసిలిటీ కూడా వుంది. పనిలో పాలుపంచుకోనివారికి ఎంతోకొంత ముట్ట చెప్పాలనుకొన్నా, పొద్దస్తమానం కష్టపడే వారికి అత్తెసరు జీతం ఇవ్వాలనుకున్నా 'గౌరవ వేతనం' అని నామకరణం చేస్తే సరిపోతుంది. హోదాల్లో పేచీ వచ్చినప్పుడు ఏం చేస్తాం... గౌరవాధ్యక్షుడు అని మరో హోదాను సృష్టించి మరీ సమస్యను పరిష్కరించుకొంటాం. కోపతాపాలమీద పొరపాటున మనం ఏదైనా ఒక మాట తూలితే ఆ ఎఫెక్టు జీవితాంతం వుంటుంది.

గౌరవం అన్న మాటను ఉపయోగించుకోవడంలో మన ఉత్తరాది రాష్ట్రాలు... అబ్బో చాలా ముందడుగు వేశాయి. కులాంతర జంటలను హత్య చేసినా అది గౌరవమేనంటూ నిర్ధారించేశాయి. మీడియా మాత్రం తక్కువ తిన్నదాయేం...! ఇలాంటి హత్యలకు 'హానర్ కిల్లింగ్' అంటూ నామకరణం చేశాయి. మర్డర్‌కు కిల్లింగ్‌కు మధ్య వున్న తేడా మామూలుది కాదు. పిచ్చికుక్కను చంపితే కిల్లింగ్ అంటారుగానీ మర్డర్ అని ఎవరూ అనరు. ఒకవేళ పిచ్చికుక్కను హత్య చేశారు అని అంటే పిచ్చి కుక్కకా లేక అన్నవాడికా అన్నది ఆలోచించాల్సిందే.

వేరే కులం వాడిని లేదా ఆమెను పెళ్లి చేసుకొంటే ఆ జంటను కిరాతకంగా హత్యచేసి కులగౌరవం కోసం చంపామంటున్నారు ఉత్తరాది కులదురహంకారులు. ఘనత వహించిన మన మీడియా కూడా తలూపేసి అవును హానర్ కిల్లింగ్ అంటూ రాసేస్తున్నాయి. చెప్పేస్తున్నాయి. మన తెలుగు మీడియా మాత్రమేం తక్కువా. హానర్ కిల్లింగ్ అన్న పదానికి గౌరవ హత్య అని తర్జుమా చేసేసింది. 'శిష్ట వ్యవహారికంబులందు గ్రామ్యంబు గ్రాహ్యంబు' అని చిన్నయ్యసూరే సూత్రీకరించారు కదా. మహాశిష్ట అయినా ఇంగ్లీషు మీడియా సృష్టిని ప్రశ్నించే హక్కు మనకెక్కడిది. ఫాలో అయిపోవడం తప్ప. బాల వ్యాకరణమే ఆ మాట చెప్పినప్పుడు మనకు సంశయాలు, కుస్సంశయాలు ఎందుకని ఎవరైనా నిలదీస్తే ఏం చెప్పగలం...!

అక్కడిదాకా వస్తే 'ప్రేమోన్మాదం' అన్న దానికి మాత్రం ఏం చెప్పగలం. ప్రేమోన్మాదంలో ప్రేమ వుంటే చంపడమెలా జరుగుతుంది. ప్రేమించిన దాన్ని ఎవరైనా నాశనం చేసుకొంటారా? ఎలా చూసినా ప్రేమోన్మాదంలో ప్రేమ ఖచ్చితంగా లేదు. పోతే... మిగిలింది ఉన్మాదం. ఇది ఉన్మాదమా... మదమా...? మదమే అయితే ఉన్మాదం ఎలా అయింది. పురుషాధిక్యత పనిచేసి ఉంటుందా...? మదం ప్రేమోన్మాదం అయినప్పుడు కుల దురహంకార హత్యను గౌరవహత్యగా గౌరవిస్తే తప్పేమిటని మీరు నిలదీస్తే మేం చెప్పగలిగింది లేదు...

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
క్రైమ్‌కథ	...	7
సీరియల్	...	8
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
రుచి	...	17
కథ	...	18
కొత్తపుస్తకాలు	...	20
చల్లచల్లగా	...	21
బాలనేస్తాలు	...	22

ఇంకా...

స్ఫూర్తి ... 4

ముందుకు నడిపిన

విప్లవ 'పయనం'

సినిమా కబుర్లు ... 10

'అల్లూరి సీతారామరాజు'లో పార్టీనంతా పెట్టేశానన్నాడు!



మాటలకోట ... 24



అందరికీ శిరోధార్యాలే...

మే మొదటివారం స్నేహ అట్టమీది కథగా కె.చరిత, యాజీవ్‌ల 'మీ నవ్వే మీకు టానిక్...' నవ్వును మించిన పరమ ఔషధం వేరే లేదని తేల్చారు. చల్లచల్లగా.. అంటూ సుగుణాల సపోటా గురించి చెబుతూ వీటిల్లో ప్రొలిఫిక్, రస్సెల్, టాకిల్ వంటి రకాలున్నాయని ప్రస్తుతించారు. ఉత్సాహంగా వుండాలంటే, ఎలా మసలుకోవాలో 'వికాసం' ద్వారా మణిదీప్ అందించిన విషయాలు అందరికీ శిరోధార్యాలే. 'బాలనేస్తాలు' పేజీలలో 'మ్యాజిక్' అంశం అందించడం బాగుంది. శు నకమహల్ దృగ్విషయం ఔరా అనిపించింది. కవిత్వం పేజీలోని కవితలన్నీ సామాజిక స్పృహతో కూడుకుని ఉండడం గమనార్హం. మున్ముందు... జన్యు లక్షణాలతో బిడ్డలను పొందే రోజు రానున్నదని 'విజ్ఞానవీచిక' ద్వారా తెలుస్తోంది. 'సినిమా కబుర్లు' ద్వారా తాను హీరో అవదలచుకోకుండా హాస్యనటుడిగానే కొనసాగాలన్న 'భరత్' అభిలాష అభినందించతగ్గది. 'ఐదుతలల పాము' నిజంగా ఉందని మీరు 'ఫొటో'తో సహ ప్రచురించడం చూసి ఆశ్చర్యపోయాం. 'మనలోమాట' ఎంత సత్యం?! గొడ్డు చాకిరీ చేసే మహిళలంతా 'ఖాళీ' అని చెప్పుకోవడం కాస్త విడ్డూరమే మరి. కాలంతో పాటు గిర్రున తిరుగుతూ శ్రమించేది వీరే.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

నేటి సమాజానికి అద్దం పట్టిన కథ

ఈవారం కవర్‌స్టోరీ 'మీ నవ్వే మీకు టానిక్' ఎంతో బాగుంది. మన నవ్వుల వెనుక ఇంత కథ ఉందా అనుకున్నాం. శ్రీశ్రీ మహాప్రస్థానం గురించి సీనియర్ రచయిత, జర్నలిస్టు సుధామగారు చెప్పిన అంశాలు చాలా ఆసక్తికరంగా వున్నాయి. బాలనటుడు భరత్‌కు సంబంధించిన విశేషాలు చాలా బాగున్నాయి. గండికోట విశేషాలు ఈ సంచిక ద్వారా తెలుసుకున్నాం. అన్నింటికీ మించి ఈ వారం కథ నారదుడు ఎంతో బాగుంది. ప్రస్తుతం సమాజంలో నెలకొన్ని వున్న పరిస్థితులకు ఈ కథ అద్దం పట్టింది.

మార్టూరు అజయ్ కుమార్,
చిలకలూరి పేట, గుంటూరు.

చదవవలసినవే

మే 2 ఆదివారం సంచికలో ప్రాచీన రహస్యాలు చక్కగా తెలిపారు. కోట విషయాలు, రాయల కొలను, శిల్పకళా చాతుర్యం చదవవలసినవే.

ఆచార్య నూతి నారాయణ రావు,
గడ్డిఅన్నారం, హైదరాబాద్.

పది మందితో చదివించా

మే 2 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో అట్టమీది కథ 'మీ నవ్వే మీకు టానిక్' చదివిన తర్వాత ప్రతీ మనిషి వికాసానికి నవ్వెంతో అవసరమని, నవ్వు ద్వారా ఇతరులను ఎలా పలకరిస్తున్నామో తెలుస్తుంది. మిగతా జీవులకు మనకు వున్న తేడా నవ్వు మాత్రమేనని, నవ్వనివారు జీవితంలో ఏమీ సాధించలేరని అధ్యయనాలు చెబుతున్నాయని తెలుసుకున్నాం. ఒంటరిగా వారికి వివిధ ప్రదేశాలలో లాఫింగ్ క్లబ్‌లు వెలసి కడుపుబ్బ నవ్విస్తూ సర్వ రోగాలనూ నివారిస్తూ, మానసిక ఆందోళన, ఒత్తిడులను దూరం చేస్తున్నాయి. మొదటి నవ్వుల దినం ఎప్పుడు జరిగిందో తెలుసుకున్నాం. నేను మాత్రం నవ్వుల దినోత్సవం సందర్భంగా అట్టమీది కథను పది మందికి చదివించి జోక్స్ వేస్తూ మిత్రులందరినీ మనసారా నవ్వించాను. వ్యాసకర్తలకు ధన్యవాదాలు.

కామిడి సతీష్ రెడ్డి,
పరకాల, వరంగల్.

కవర్‌స్టోరీ అద్భుతవరం

మే మొదటి వారం స్నేహ సంచిక పాఠకులకు లభించిన అద్భుత వరం. ఈవారం 'కవర్‌స్టోరీ' మీ నవ్వే మీకు టానిక్.. అంటూ సదా నవ్వులదించింది. చదివినంతసేపు ఎంతో బలాన్నిచ్చింది. ఈ శీర్షిక పాఠకులందరికీ నవ్వుల తోటలో విరిసిన కుసుమంగా తోచింది. నవ్వుతో ఆ ప్రాంతమంతా సుమ పరాగాల సౌగంధాన్ని వెదజల్లుతుంది. అదే నవ్వులోని మహత్తు. సర్వం జగమంతా హాస్య పర్వం. నవ్వే మనిషికి అందం, ఆనందం, బలం. అది వుంటే ప్రతి మనిషీ టానిక్కే వాడనవసరం లేకుండా సంపూర్ణ బలవంతుడవుతాడనేది కవర్ స్టోరీ రుజువు చేసింది. ఈ వారం 'చల్లచల్లగా' శీర్షికలో సుగుణాల సపోటా గురించిన ఆరోగ్య రహస్యాలు, ఉపయోగాలు, వెరైటీలు ఎంతో సవివరంగా తెలిపినందుకు ధన్యవాదాలు. 'రుచి'లో మ్యాంగో తోటలో విహరింప చేశారు. ఈ వారమంతా తీయదనాలతో ఆనందాన్ని పంచారు. ధన్యవాదాలు. చివరి పేజీ అట్టపై 'రైతు – నలుగురు దొంగలు' కథ ఆలోచింప చేస్తోంది. ఈ వారం 'కవిత్వమ్'లోని 'గొంతు పంట' మాకిచ్చింది ఆనందాల బాట. విరితోట. 'విజ్ఞానవీచిక'లో 'మన రాత మన చేతిలోనే' అంటూ జన్యు వివరాల్ని తెలిపారు. అవి ఎంతో ఆలోచనాత్మకంగా వున్నాయి.



టి.వి.డి.ఎస్. సీతారామారావు,
విజయవాడ.

కథ బాగుంది

విజ్ఞానవీచికలో డాక్టర్ విజయ్ గారు మానవ జన్యువుల గురించి తెలిపినందువల్ల మన గురించి మనం తెలుసుకోవడానికి వీలుపడింది. అలాగే రాబోయే తరం మనకన్నా ఎక్కువ విషయాలు తెలుసుకుని బాగుంటారని ఆనందమూ కలిగింది. 'నవ్వు నాలుగు విధాల చేటు' అనే నానుడి బాగా ప్రచారంలో వుంది. దీన్ని ఆడవాళ్లమీద చెబుతారు. దీనికి తార్కాణంగా దుర్యోధనుణ్ణి చూసి పాంచాలి నవ్వినందువల్ల మహాభారత యుద్ధం జరిగిందని చెబుతారు. ఇది ఆడవాళ్లని నవ్వకుండా అణిచిపెట్టడానికి ప్రయోగించిన సామెత. నిజానికి నవ్వు నాలుగు విధాలుగా మేలు చేస్తుందని 'మీ నవ్వే మీకు టానిక్' అనే వ్యాసంలో రచయితలు కె. చరిత, యాజీవ్ గార్లు చక్కగా నిరూపించారు. సపోటా రోజూ చూసే పండే. అయినా ఈ వ్యాసం చదివిన తర్వాతే ఆ పండు తినాలనిపించింది. అయితే చక్కెర వ్యాధి గ్రస్తులకు హెచ్చరికలు కూడా రాసి వుంటే బాగుండేది. 'నారధుడు' కథ బాగుంది.

ఇలిపిల్ల సూర్యనారాయణ,
భీమనవారిపేట, విజయవాడ.

★

స్పెషల్ బంపర్ ఆఫర్ ! ఈ అవకాశం 2000 మందికే !

రోజుకు ఖర్చు
రూ.3/- లు !

ఇంగ్లీష్‌లో సులభంగా మాట్లాడండి !

రూ.610/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3			
రూ.170/-	+	రూ.200/-	+	రూ.240/-	=	రూ.610/-	ఇవన్నీ రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ రూ.130/-

డివిజన్-2 ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది.ఈ కోర్సు రూ.210/-

పూర్తి డబ్బు వాపస్

మీ డబ్బుకి 100% గ్యారంటీ. ఈ కోర్సు మీకు 100% సంతృప్తిని ఇస్తుంది. మనస్ఫూర్తిగా మీకీ కోర్సు నచ్చలేదని అనిపిస్తే, ఈ కోర్సు పుస్తకాలని బరబరా చింపేసి, ఆ ముక్కల్ని 15 రోజుల్లోపల మాకు తిప్పి పంపండి. మీ డబ్బుని (కేవలం పోస్టు ఖర్చులు మాత్రం మినహాయించి) మీకు ఎమ్.ఓ.చేస్తాం. ఇది మీ డబ్బుకి మేమిచ్చే గ్యారంటీ! మీరీ కోర్సులో చేరినందువల్ల లాభమేతప్ప ఎటువంటి నష్టమూలేదు. గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

ఈ కోర్స్ మొత్తం రెండు నెలలు. ఒక్కొక్క రోజుకు రూ 3/- ల ఖర్చు. మొత్తం సుమారుగా రూ 200/- ల తోనే ఇంగ్లీష్ నేర్చుకోండి.

కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు
(4 ఇన్ 1 పోకెట్ సైజులో)



(బొమ్మలో చూపిన ప్రకారం కాకుండా పోకెట్ సైజు పుస్తకాలే అని గమనించగలరు)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

స్పెషల్ బంపర్ ఆఫర్ కూపన్

STUDENTS' ENGLISH INSTITUTE

5116-122

Post Bag No. 8569,
New No. 203, Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.610/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు మరియు 4 ఉచిత పుస్తకాలు , ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

Name: ....

Address: ....

....

....

.... Pincode: [ ][ ][ ][ ][ ][ ]

ముందుకు నడిపిన విప్లవ 'పయనం'



నంద్యాల నరసింహారెడ్డి
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,
మాజీ శాసనసభ్యులు.

6వ తరగతి నుంచి డిగ్రీ వరకు నా చదువు నల్గొండలోనే గడిచింది. మాకు కమ్యూనిస్టు సాహిత్యం, రష్యా సాహిత్యం తప్ప మరేం అందుబాటులో వుండేదికాదు. "అమ్మ, శివవర్మ సంస్మృతులు, వారి జీవిత చరిత్రలు" చదివాను. 1984లో సుందరయ్యగారు అనారోగ్యంతో చెన్నైలో వైద్యం చేయించుకుంటున్నారు. ఆయన జీవిత చరిత్రను కా॥విఠల్ రాస్తున్నారని, టేప్ చేస్తున్నారని తెలిసింది. అది పుస్తకరూపంలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎంతగానో ఎదురుచూశాం. 'విప్లవపథంలో నా పయనం' ప్రింటు వచ్చిన రోజే తీసుకొని బంగళా పైకెళ్లి ఏకబిగిన చదివేశా. అది చదివినప్పుడు ఒకటే ఆలోచన. ఇది అందరికీ సాధ్యమయ్యేదేనా? ఇంత త్యాగం చేసే వారు మళ్లీ వస్తారా? అనిపించింది. మనం కూడా నిబద్ధతతో ఎంతో కొంత చేయాలి అనుకున్నా. భూస్వామ్య కుటుంబానికి చెందినవాడినైనా వర్కింగ్‌క్లాస్‌వైపు వచ్చా. అప్పట్లో మాకు ఓ ఇండస్ట్రీ వుండేది. ఆదాయ వనరులున్నాయి. కానీ పూర్తికాలం కార్యకర్తగా వచ్చాను. అందుకు కుటుంబ మద్దతు వుంది. వేళకొచ్చి భోజనం చేసి వెళ్లమని మాత్రం చెప్పేవారు నాన్న.

1968-69లో ఎనిమిదో తొమ్మిదో చదువుతున్నాను. ప్రత్యేక తెలంగాణా వాదం వచ్చింది. చదువుకున్న యువతంతా తెలంగాణావాదంతో వున్నారు. నేను మాత్రం సమైక్యవాదం. నల్గొండలో చదువుతున్నా. జై తెలంగాణా అనమన్నారు. నేను అనన్నాను. కొడతానన్నారు. పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. మిగతావారంతా తెలంగాణా ప్రజాసమితి వైపు వున్నారు. నేను మాత్రం సిపిఎం వైపున. ఉప్పల సాలయ్య అనే వ్యక్తి గోడమీద సున్నం, పిడస చేసి సుత్తి కొడవలి వేసేవాడు. నేను తాటి మట్టతో బ్రష్షు చేసి ఎర్రమట్టి, మట్టి గోడల మీద "ఈ గుర్తుకే మన ఓటు" అని రాసేవాణ్ణి. అంతకు మించి అభ్యర్థి పేరు రాసే పరిస్థితి వుండేదికాదు. అప్పుడు విద్యార్థి ఉద్యమంలో వున్నా. 8వతరగతిలోనే ఎస్ఎఫ్ఐలో చేరా. 78లో పార్టీ సభ్యత్వం తీసుకున్నా. పూర్తి నిబద్ధతతో పార్టీకోసం పనిచేసేలా లింగారెడ్డిగారు, నర్రా రాఘవరెడ్డిగారు ప్రోత్సహించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎలా వుండాలో, ప్రజాపోరాటం ఎలా చేయాలో, వున్న చట్టాలను ఎలా ఉపయోగించుకోవాలో, అవతలివారు హింసకు పాల్పడినా మనం హింసకు దిగకుండా వారిని జనాల్లో ఎండగట్టి ప్రజలనుంచి ఎలా దూరం చేయాలో చెప్పారు.

71లో ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు మా జిల్లాలో శోభనాద్రిపురంలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్‌గా మధుగారు వ్యవహరించారు. పుచ్చలపల్లి సుందరయ్యగారు క్లాస్ చెప్పడానికొచ్చారు. ఆయనను తొలిసారిగా చూసిందక్కడే. అప్పుడు పిఎస్ గురించి చెప్పింది విని స్ఫూర్తి పొందాను. 1985 మే 19న ఆయన చనిపోయిన రోజు. విషయం తెలవగానే అవస్థలు పడుతూ లారీలో తెల్లవారుఝాము 3.30కు విజయవాడ చేరుకున్నాం. అక్కడ వసతులేంలేవు. ఎక్కడా చోటు లేదు. ఎటు చూసినా జనాలు. పేపరు పరుచుకొని పేవ్‌మెంట్‌మీదే పడుకున్నాను. కడసారి పిఎస్‌ను చూడాలన్న కాంక్ష తప్ప నాకింకేం లేదు. ఉదయం వెళ్లి చూశాను. పార్టీవాళ్లు ఏర్పాటు చేసిన నీళ్లు, తిండి తప్ప మరేం అందుబాటులో లేవు. జనాలు లెక్కకు మిక్కిలిగా రావడంతో ఆ ఏర్పాట్లు చాలక... హోటళ్ల వారికి పిలుపునిచ్చారు. కొన్ని హోటళ్లు తెరచి ఒకటి రెండు కూరలతో వండిపెట్టారు. అంతిమయాత్ర ప్రదర్శన లక్షలాది జనాలతో జరిగింది. అంతమంది వచ్చినా... ఎంతో క్రమశిక్షణతో పాల్గొన్నారు. సుందరయ్యగారి గురించి నాయకులు ఇచ్చిన ఉపన్యాసాలను ఎంతో నిశ్శబ్దంగా విన్నారు. నీతి, నిజాయితీతో నిస్వార్థసేవ చేసిన వారిని జనాలు ఎంతగా గుర్తుంచుకుంటారో అప్పుడు నా మనసులో హత్తుకుపోయింది.

ఈ వివరాలన్నీ వినడం, అనుకోవడం వేరు. స్వయంగా ఆయన రాతలో చదవడం వేరు. అందుకే ఆ పుస్తకం అంతగా నచ్చింది. వారి జీవిత చరిత్ర మొదటినుంచి చూస్తే ఒకటి స్పష్టంగా తెలుస్తుంది. వారు ఏదైనా ఒక లక్ష్యం పెట్టుకుంటే దాన్ని

స్ఫూర్తి



గంటల తరబడి శ్రమించడం వారికున్న మరో గొప్ప లక్షణం. క్లాసు చెప్పినా, ఉద్యమం నిర్మించినా, అధ్యయనం చేసినా, ఉపన్యాసమిచ్చినా ... ఏది చేసినా దానికోసం ఎంతో శ్రమించేవారు. ఉపన్యాసం, క్లాసుల్లో.... 'ఇది అనవసరంగా చెప్పారే' అనడానికి వుండేదికాదు. అవసరం మేరకే ఉపన్యాసం ఇచ్చేవారు. కార్యకర్తలను, నాయకులను కాపాడుకోవడానికి ఎంతగానో తపనపడేవారు. తన పుస్తకంలో కూడా కార్యకర్తలపట్ల ప్రగాఢ ప్రేమాభిమానాలు వ్యక్తిగత అనుబంధం అవసరమని నొక్కి చెప్పేవారు. ఇందుకు ఒక్క ఉదాహరణ చాలు. తెలంగాణా సాయుధ పోరాటంలో అనేక మందికి శిక్షలు పడ్డాయి. వారిని కాపాడ్డానికి ఎంతగానో ప్రయత్నించారు. ఒక సందర్భంలో తీవ్ర అనారోగ్యంపాలై మాస్కో వెళు తున్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి పిఎస్‌ను పరామర్శించడానికి వచ్చారు. "మీ ఆరోగ్యంకోసం మేమేం చేయాలి?" అని ఆయన అడిగితే పిఎస్ తెలంగాణా పోరాటంలో శిక్షలు పడ్డవారిని విడుదల చేయాలని కోరారు. క్యాడర్ పట్ల అంత ఆపేక్ష, తపన కనబరచేవారు. తనతో సన్నిహితంగా మెలిగినవారిని పిఎస్ మర్చిపోయేవారే కాదు.

సాధించేవరకు విరామం వుండేదికాదు.

చిన్నతనంలోనే ఓ కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేసి...తక్కువ ధరకు సరకులు అందించారు. కుల పట్టింపులు లేకుండా జనాలతో కలిసిపోయేవారు. ప్రతిదీ చేసి చూపించేవారు. ఆయన జీవితమంతా శాస్త్రీయ సిద్ధాంతం కోసమే పోరాడారు. ముంబైలో లీలగారిని చూచి వివాహ ప్రతిపాదన చేశారు. ఇద్దరూ ఆదర్శప్రాయ జీవితాన్ని గడిపారు. సమాజమే తమ పిల్లలనుకున్నారు. పిల్లల అవసరం లేదనుకోవడం కూడా ఎందరికో స్ఫూర్తినిచ్చింది. నేటికీ ఆ స్ఫూర్తి ఎందరిలోనో కనిపిస్తుంది. ముఖ్యంగా బెంగాల్‌లో బాగా వుంది. దాని వెనక వున్న కారణాలు కూడా ఆయన రాశారు.

మరో ప్రధానాంశమేమంటే... పిఎస్ చెప్పదలచుకున్నది ఏదైనా సరే దేనికీ జంకకుండా చెప్పేవారు. గంటల తరబడి శ్రమించడం వారికున్న మరో గొప్ప లక్షణం. క్లాసు చెప్పినా, ఉద్యమం నిర్మించినా, అధ్యయనం చేసినా, ఉపన్యాసమిచ్చినా ... ఏది చేసినా దానికోసం ఎంతో శ్రమించేవారు. ఉపన్యాసం, క్లాసుల్లో.... 'ఇది అనవసరంగా చెప్పారే' అనడానికి వుండేదికాదు. అవసరం మేరకే ఉపన్యాసం ఇచ్చేవారు. కార్యకర్తలను, నాయకులను కాపాడుకోవడానికి ఎంతగానో తపనపడేవారు. తన పుస్తకంలో కూడా కార్యకర్తలపట్ల ప్రగాఢ ప్రేమాభిమానాలు వ్యక్తిగత అనుబంధం అవసరమని నొక్కి చెప్పేవారు. ఇందుకు ఒక్క ఉదాహరణ చాలు. తెలంగాణా సాయుధ పోరాటంలో అనేక మందికి శిక్షలు పడ్డాయి. వారిని కాపాడ్డానికి ఎంతగానో ప్రయత్నించారు. ఒక సందర్భంలో తీవ్ర అనారోగ్యంపాలై మాస్కో వెళుతున్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి పిఎస్‌ను పరామర్శించడానికి వచ్చారు. "మీ ఆరోగ్యంకోసం మేమేం చేయాలి?" అని ఆయన అడిగితే పిఎస్ తెలంగాణా పోరాటంలో శిక్షలు పడ్డవారిని విడుదల చేయాలని కోరారు. క్యాడర్ పట్ల అంత ఆపేక్ష, తపన కనబరచేవారు. తనతో సన్నిహితంగా మెలిగినవారిని పిఎస్ మర్చిపోయేవారే కాదు. ఇందుకు సంబంధించి నాకు చాలా ఉదాహరణలు తెలుసు. సాయుధ పోరాటకాలంలో ఆయనను ఎరిగిన మా జిల్లా వాసులు .. ఆయన పేరు వింటేనే పులకరించి పోయేవారు. పిఎస్ మా జిల్లా వచ్చినప్పుడు బక్కయ్య ఆయనకు కొరియర్‌గా పనిచేశాడు. అతను ఓసారి హైదరాబాద్‌లో వున్న పిఎస్‌ను కలిసి రేగట్ట గ్రామంలో చెరువు ఒకటి ఏర్పాటు చేయించమని అడగడానికి వెళ్లాడు. క్వార్టర్ దగ్గరకెళ్లి కిటికీలోంచి తొంగి చూస్తుంటే పిఎస్ గమనించి గబగబా బయటకెళ్లి అతణ్ణి ఆలింగనం చేసుకుని లోనికి ఆహ్వానించారు. కుశల ప్రశ్నలు వేసి విషయం తెలుసుకొని ఆరు లక్షలతో చెరువు శాంక్షన్ చేయించారు పిఎస్. అయితే అది పూర్తికాలా. తిరిగి ఆ తర్వాత నేను 1994 శాసనసభ ఎన్నికల్లో గెల్చాక అక్కడికెళ్లా. బక్కయ్య వచ్చి చెరువు గురించి చెప్పాడు. మళ్లీ డబ్బు శాంక్షన్ చేయించి చెరువు కట్ట వేయించాను. ఊరికి చెరువు కావాలన్న పట్టుదలతో బక్కయ్య ఇంట్లో తిని చెరువు పని పర్యవేక్షించేవాడు. పిఎస్ నుంచి పొందిన స్ఫూర్తితోనే అతనా పనంతా చూసేవాడు. దానికి బక్కులు చెరువనే పేరు స్థిరపడిపోయింది. విధానాల విషయంలో పిఎస్ ఎక్కడా రాజీపడేవారు కారు. ఎంత మంచి స్నేహితులైనా సరే ఆ విషయంలో తేడా వుంటే విభేదించేవారు. నిబద్ధతగల, ఆదర్శ నాయకుడాయన. మొండిగా వ్యవహరించిన సందర్భాలూ వున్నాయి. కమ్యూనిస్టుపార్టీని విప్లవకర పార్టీగానే కాక విలువలుగల పార్టీగా తీర్చిదిద్దిన వారిలో పిఎస్ అగ్రగణ్యుడు. ఇదంతా యాదృచ్ఛికంగా జరగలేదని, ఆయన వ్యక్తిత్వంలో, ఆలోచనల్లో ఇందుకు పునాదులున్నాయని ఆత్మకథ తెలియచెప్తుంది.

ఆయన ఇచ్చిన స్ఫూర్తితో, ఆయన నుంచి గ్రహించిన ఆదర్శాలతో నడిచే ప్రయత్నం చేస్తున్నాను. ఎమ్మెల్యే అయ్యాక ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజాప్రతినిధిగా ఆయనను దృష్టిలో పెట్టుకొని పనిచేయడానికి ప్రయత్నించాను. నీటి వనరుల మీద ఆయన ఆనాడు రాసింది నేటికీ వర్తిస్తుంది. అంత నిష్కర్షగా చెప్పారాయన. నేను నీటి వనరుల మీద కృషి చేయడానికి అదే ఉత్తేజమిచ్చింది. సాగు, తాగు నీటి వనరులపైన, ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు రక్షిత నీటిని అందించే విషయంమీద పథకాలు మంజూరు చేయించాను. శ్రీశైలం ఎడమ కాల్వ పథకం సాధించి అమలు చేయించడానికి ఎంతగానో కృషి చేశాం. అవసరమైన వాళ్లు మన దగ్గరకొస్తారు. మనకు ఓటేసినవాళ్లు మన దగ్గరకు రారు. వారికోసం పనిచేయాలన్నది పిఎస్ ఆలోచన. మన దగ్గరకు రాని వాళ్ల పని నా పని అనుకుని పనిచేయాలి. సేవా దృక్పథంతో ప్రజాసమస్యలు పరిష్కరించాలి. అలా చేస్తే ఫలితాలు కూడా వచ్చాయి. అన్ని గ్రామాలకు నీరు, పాఠశాలలు, కనీస సౌకర్యాల కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాను.

ఇవాళ మన చుట్టూ పచ్చి అవకాశవాద ధోరణి వుంది. సంస్కరణల ప్రభావం, స్వార్థపూరిత పరిస్థితులు ఎక్కువౌతున్నాయి. ఈ తరుణంలో త్యాగం అన్న మాటకే విలువ లేకుండా పోతోంది. అలాంటి త్యాగం గురించి నాయకుల గురించి చదివే వారే తగ్గారు. ప్రచార సాధనాలు కూడా వినిమయ సంస్కృతి వైపు నెడుతున్నాయి. ప్రజలకు ఇవ్వాల్సిన స్పిరిట్ కంటే అవకాశవాదాన్ని ప్రోత్సహించే నేటి పరిస్థితుల్లో సుందరయ్య గారి సాహిత్యాన్ని ప్రజలకు అందించాలి. ప్రజలకోసం పనిచేసే కార్యకర్తలను, నాయకులను తయారు చేయాల్సిన అవసరం మరింత వుంది. ఆదర్శాలను నిలుపుకోవాల్సిన అవసరం వుంది. ప్రజలకోసం త్యాగం చేసే లక్షణాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరమెంతైనా వుంది.

ఆయనను తొలిసారిగా చూసిందక్కడే. అప్పుడు పిఎస్ గురించి చెప్పింది విని స్ఫూర్తి పొందాను. 1985 మే 19న ఆయన చనిపోయిన రోజు. విషయం తెలవగానే అవస్థలు పడుతూ లారీలో తెల్లవారుఝాము 3.30కు విజయవాడ చేరుకున్నాం. అక్కడ వసతులేంలేవు. ఎక్కడా చోటు లేదు. ఎటు చూసినా జనాలు. పేపరు పరుచుకొని పేవ్‌మెంట్‌మీదే పడుకున్నాను. కడసారి పిఎస్‌ను చూడాలన్న కాంక్ష తప్ప నాకింకేం లేదు. ఉదయం వెళ్లి చూశాను. పార్టీవాళ్లు ఏర్పాటు చేసిన నీళ్లు, తిండి తప్ప మరేం అందుబాటులో లేవు. జనాలు లెక్కకు మిక్కిలిగా రావడంతో ఆ ఏర్పాట్లు చాలక... హోటళ్ల వారికి పిలుపునిచ్చారు. కొన్ని హోటళ్లు తెరచి ఒకటి రెండు కూరలతో వండిపెట్టారు. అంతిమయాత్ర ప్రదర్శన లక్షలాది జనాలతో జరిగింది. అంతమంది వచ్చినా... ఎంతో క్రమశిక్షణతో పాల్గొన్నారు. సుందరయ్యగారి గురించి నాయకులు ఇచ్చిన ఉపన్యాసాలను ఎంతో నిశ్శబ్దంగా విన్నారు. నీతి, నిజాయితీతో నిస్వార్థసేవ చేసిన వారిని జనాలు ఎంతగా గుర్తుంచుకుంటారో అప్పుడు నా మనసులో హత్తుకుపోయింది.

★

కవిత్వమ్

మోదుగ కళ్లు

కళ్లు మోదుగు పూలవుతున్నాయి
శ్వాసలు కెరటాలవుతున్నాయి
చేతులు నిచ్చెనలవుతున్నాయి
తలలు నిప్పుగూళ్లవుతున్నాయి

బూజుపట్టిన అంటరానితనం
మాయావిలా కాలపు గాలిలో మిళితమవుతూ
ఇంటింటా అనుభవానికొస్తుంది!
ప్రతీకారం మరుగుతుంది

ప్రతి ఇంట్లో!
సమతా పాదాలకి బదులు
అస్పృశ్యతా హస్తాలు
కాలం వెంబడి!

రకరకాల ఆఫీసులు పెట్టిమరీ



అంటరానితనాన్ని
అంటుగడుతున్నారు
సంతల్లో అమ్ముతున్నారు!

జేబులో
అస్పృశ్యతని దాచుకుంటే
గుండెలు కోల్పోవలసి వస్తుంది ప్రతిగా!
బహుపరాక్!

చల్లగాలిని సైతం
సుడిగాలిగా మారుస్తుంది
అంటరానితం!
సెలయేటిని సైతం
సునామీగా మారుస్తుంది
ఈ అంటరానితనం!

ఆకాశంలోని ఉరుములు, పిడుగులు
ఈ నేల మీది దప్పులను
శృతి చేస్తున్నాయి!
అంటరానితనమా
తస్మాత్ జాగ్రత్త!

- ఒబ్బిని సన్యాసిరావు

రైతు బతుకు

కష్టకాలమొచ్చె రైతుకు
కదలలేకపాయె బతుకు
వానలేమో కరువైపాయె
బాయిఊట తగ్గిపాయె....!
పంటపొలం ఎండవట్టె
ఉన్న కరెంటు కోతపెట్టె
అరెకరం తడవకపాయె...!
పశువులకు మేత
కొరతాయె
గడ్డి కొనిపోదమంటే
ధరలేమో బగ్గుమనే
ఇక రైతన్న పశువులన్ని అమ్మవట్టె
పాలు, పెరుగు కరువాయె....!
పల్లె బతుకు గిట్లాయె
పుట్టెడు వడ్లు పండకపాయె
పర్వాలు రానే వచ్చే
ఆలియేమో దిగులు చెందె...!
బిడ్డలేమో చదువవట్రి
కాలమేమో గిట్లచేసె
గవర్నమెంటు చూడదాయె
ప్రతినిధుల పలుకు లేదాయె....!
బ్యాంకు రుణం లేదనిరి
కష్టకాలం పోయేదెట్లా
రైతన్న బతుకు మారేదెట్ల....!

- ఉండ్రాల రాజేశం

తీరికెక్కడిది ...!

జనం ముంగిట సంతోషాలన్నీ ఉన్నాయి
కానీ చిరునవ్వు నవ్వే తీరికే లేదు
రాత్రింబవళ్ళ పరుగుల ప్రపంచంలో
జీవితం కోసమూ సమయం లేదు

అమ్మ పాడిన జోలపాట స్మృతులైతే ఉన్నాయి
కానీ అమ్మను అమ్మా అని పిలిచే తీరికే లేదు
మనమెలాగూ అన్ని బంధాలూ తెంపేశాం
ఇప్పుడు వాటిని పాతిపెట్టేందుకూ తీరిక లేదు

అన్ని పేర్లూ మొబైల్లో ఉన్నాయి
కానీ తీయని స్నేహానికీ తీరిక లేదు
బయటి వాళ్ళ గురించి ఏమి చెబుతాం
తన వాళ్ళ కోసమూ తీరిక లేదు

నీలాల కన్నుల్లో నిద్ర చాలానే ఉంది
కానీ నిద్రించేందుకూ తీరిక లేదు
హృదయమంతా దుఃఖంతో నిండి ఉంది
కానీ ఏడ్చేందుకూ తీరిక లేదు (ఇది నూటికి నూరు పాళ్ళూ నిజం)

పైసల కోసం ఎంతగా పరుగులు తీశామంటే
అలసిపోయేందుకు కూడా తీరిక లేదు
ఇతరుల బాధల్ని ఏమి పట్టించుకుంటాం
మన కలలకే తీరిక లేనప్పుడు

జీవితమా నువ్వే చెప్పు
ఇలాంటి జీవితానికేమవుతుంది
క్షణం క్షణం చచ్చే వాళ్ళకు
జీవించేందుకూ తీరిక లేదు

(జాతీయభాషలో నెటిజనులను ఆలోచింపచేస్తున్న కవితకు ఆంధ్రానువాదం :
సింహాద్రి సరోజిని)

క్రైమ్ కథ

బుల్లెట్

భర్త అర్ధరాత్రి తలుపు తడితే ఆత్రంగా వెళ్లి తెరిచింది రాణి.

"ఎంతసేపని ఎదురుచూడను. నిన్న వస్తానన్నారు. ఒంటరిగా ఒక్కదాన్ని ఈ కొంపలో ఎలా ఉండను?" రుసరుసలాడింది.

"మరి ఉద్యోగిని ఏరికోరి తెచ్చుకున్నావు. తప్పదు. అదే ఏ పాన్‌షాపు వాడో అనుకో పూటకు మూడుసార్లు నీ ముందే ఉండేవాడు" అని నవ్వుతూ చెప్పి గదిలోకి దూరిపోయాడు.

నోట్లకట్టలు టేబుల్ మీదపెట్టాడు.

"అసలేం చేస్తున్నారు? ఇంత డబ్బేమిటి?" చేతిలోకి కట్టలు తీసుకుని అడిగింది.

"నీకు కావల్సిన వస్తువులు... అవే నగలు కొనుక్కో. దుబారా చేయకు. ఇంత డబ్బు అని ఆశ్చర్యపోకు. ఈ విషయం ఎవరికీ చెప్పకు. వేణ్ణీళ్లపెట్టు స్నానం చేయాలి" అని పెద్దగా ఆవులించాడు కిషోర్.

రాణికి అర్థంకాకపోయినా డబ్బును బీరువాలో పడేసి వేణ్ణీళ్ల పనిలో పడింది. అతడి ప్యాంటు తడుపుతుండగా ఠంగ్‌మని బుల్లెట్ పడింది. చేతిలోకి తీసుకుని చూసి గతుక్కుమంది.

తొలిసారిగా అనుమానించింది. అర్ధరాత్రివేళ భర్త నోట్ల కట్టలతో వస్తుంటాడు. మెడికల్ రిప్రజెంటేటివ్‌ని అని చెప్పుకుంటున్నాడు తప్పితే ఒక్క డ్రగ్ అతడి దగ్గర ఉండదు. మందులు ఆఫీసునుంచి తీసుకుపోయి వచ్చేటప్పుడు అక్కడే ఇచ్చేసి వస్తుంటానని చెబుతుంటాడు. అతడు ఏదో నేరపూరితమైన చర్యల్లో ఉన్నాడని నిర్ణయానికి వచ్చి డీమ్ అయిపోయింది. బుల్లెట్‌ని వేణ్ణీళ్ల పక్కనే కన్పించేలా పెట్టింది. స్నానం చేస్తుండగా కిషోర్‌కు బుల్లెట్ కన్పించడంతో ఠారెత్తిపోయి దాన్ని తీసి బాత్‌రూమ్ గట్టుమీద పెట్టాడు. ఇదంతా తలుపు సందులోంచి చూసింది. తన అనుమానం నిజమేననుకుంది.

కిషోర్ వారం రోజులు ఇల్లు కదలకుండా ఉన్నాడు. టీవీ ముందు కూర్చుని ఛానెల్‌లో వచ్చే నేరవార్తలు ఆసక్తిగా చూస్తుండడం క్రీగంట గమనించింది రాణి. అలాగే "పొరుగున ఉన్న నగరశివార్లలో ఒకింట్లో ముసుగులు వేసుకుని దోపిడీ చేసిన దొంగలు" అనే వార్తను పదేపదే కిషోర్ చదవడం చూసింది. ఇందులో తన భర్త ఉన్నాడని మరింతగా నమ్మింది.

ఆమెకు భయం ఆవరించి తిండికి నిద్రకు దూరమై మంచం పట్టింది. ఏ క్షణమైనా పోలీసులు ఇంటికి వస్తారని, ఎక్కడ కుక్కల అరుపులు విన్నా భయపడిపోతోంది. ఇలా అయితే



నర్సును చూసుకోమని చెప్పి బయటికి వెళ్లాడు కిషోర్. కొద్దిసేపటికి రాణి "ప్లీజ్ నేరాలు చేయవద్దు. అవి ఎన్నాళ్లో సాగవు. ప్రాణాల మీదకు వస్తాయి. నగరశివార్లలో దోపిడీ చేశారు మీరు. అందుకే అంత డబ్బు తెచ్చారు" అని పదేపదే కలవరించింది. నర్సు విని ఆశ్చర్యపోయింది. అప్పటికే ఆ దోపిడీ గురించి పత్రికల్లో చదివినందువల్ల ఆమె ఆ విషయాన్ని పోలీసులకు ఫోన్ చేసి చెప్పింది. పోలీసులు వచ్చారు. కిషోర్ బయటికెళ్లాడని తెలుసుకుని అతడికోసం అక్కడే మాటేశారు.

ఈమె దక్కదని ఆసుపత్రికి తీసుకెళ్లాడు కిషోర్. డాక్టర్ ఏవో పరీక్షలు చేసి "జ్వరం ఎక్కువగానే ఉంది. ఇక్కడే రెండురోజులుండండి" అని చెప్పి రూమ్ ఎలాట్ చేశాడు. ఎన్ని మందులు ఇచ్చినా జ్వరం కంట్రోల్ కాకపోవడంతో డాక్టర్ "వాట్ కిషోర్! ఈమె ఏదో తీవ్రంగా ఆలోచిస్తోంది. మీకేమైనా తెలుసా? దాని వల్లే జ్వరం కంట్రోల్ కావడంలేదు" అని అడిగాడు.

"పెళ్లయి రెండేళ్లయింది. ఎలాంటి రుగ్మతలూ రాలేదు. వారం రోజుల నుండి నిద్రపోకుండా రూఫ్‌వైపు చూస్తోంది. అడిగితే చెప్పడంలేదు. అసలు ఏమైంది?" అని భార్యవైపు చూశాడు. ఆమె కళ్ల నుండి వచ్చిన నీళ్ల చెంపల మీదగా కారాయి. డాక్టర్ ఆమెకు నిద్రపట్టేందుకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి వెళ్లిపోయాడు.

ఒక నర్సును ఆమె బెడ్‌పక్కనే ఉంచారు.

అక్కడే కిషోర్ భార్యను చూస్తూ ఆలోచనల్లో పడ్డాడు. బాత్‌రూమ్‌లో బుల్లెట్ చూసిందా? తన గుట్టు తెలుసుకుందా? ఇతరత్రా షాకింగ్ ఆమెకు ఏమి ఉంటుంది? ఎంతాలోచించినా కారణం తెలియలేదు.

నర్సును చూసుకోమని చెప్పి బయటికి వెళ్లాడు కిషోర్. కొద్దిసేపటికి రాణి "ప్లీజ్ నేరాలు చేయవద్దు. అవి ఎన్నాళ్లో సాగవు. ప్రాణాల మీదకు వస్తాయి. నగరశివార్లలో దోపిడీ చేశారు మీరు. అందుకే అంత డబ్బు తెచ్చారు" అని పదేపదే కలవరించింది. నర్సు విని ఆశ్చర్యపోయింది. అప్పటికే ఆ దోపిడీ గురించి పత్రికల్లో చదివినందువల్ల ఆమె ఆ విషయాన్ని పోలీసులకు ఫోన్ చేసి చెప్పింది. పోలీసులు వచ్చారు. కిషోర్ బయటికెళ్లాడని తెలుసుకుని అతడికోసం అక్కడే మాటేశారు.

కిషోర్ రాగానే రూమ్‌లోంచి వెళ్లిపోయింది నర్సు.

రాణి కలవరింతల్లో దోపిడీ గురించి పదేపదే అంటోంది.

అది విన్న కిషోర్ తనెక్కడ జైలు పాలవుతానని ఆమె ముఖం మీద తలగడదిండు అదిమి ఊపిరాడకుండా నొక్కేయబోయాడు. అక్కడే పొంచున్న పోలీసులు వచ్చి కిషోర్‌ను పట్టుకున్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైతే రాణి ప్రాణాలు గాల్లో కలిసేవి.

"రేయ్ బద్మాష్! దోపిడీలో ఎలాంటి ఆనవాళ్లు లేకుండా చాలా కేర్‌ఫుల్‌గా చేశావు. నీవు నేరాల్లో ఆరితేరినవాడిలా ఉన్నావు. చివరకు నీ భార్యను కూడా చంపేయబోయావు. ఏమి చూసింది. ఇలా బెంగపెట్టుకుని కలవరింతల్లో ఉంది" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"నా ప్యాంటులో బుల్లెట్‌ను చూసింది. ఆరాతీసి నేను చేసిన నేరాన్ని కూడా పసిగట్టింది. పాపం సకాలంలో వచ్చారు కనుక బతికింది. లేకుంటే చంపేసేవాడిని"

"ఆ దోపిడీ ఎంతమంది కలిసి చేశారు?"

"నలుగురం కలిసి చేశాం. ప్లాన్ నాది. నాతో ఉన్న ముగ్గురూ అప్పటికప్పుడు తగిలినవారే. వారెవరో తెలియదు. దోపిడీ చేశాక డబ్బు, నగలు పంచుకున్నాం. ఆ డబ్బుతో వారు ఎటో వెళ్లిపోయారు. నేనెప్పుడూ గ్యాంగును నడపను" ఏమాత్రమూ దాచకుండా చెప్పాడు.

"రాణీ! నీ కలవరింతలతో నన్ను పట్టించేశావు. డాక్టర్! ఆమెను రక్షించండి. ధైర్యం చెప్పి కోలుకునేలా చేయండి" అని చెప్పి పోలీసులతో నడిచాడు.

- యర్నాగుల సుధాకరరావు

సీరియల్

వియత్నాం గెరిల్లా

17వ భాగం

__జరిగిన కథ:__

హావ్ పట్ల రచయిత సానుభూతిగా ఉండడం ఆమె గమనిస్తుంది. అదేమీ పట్టించుకోకుండా హావ్ తన కథను చెప్పడం ప్రారంభిస్తుంది. ఇంతలో నర్సు వచ్చి ఇప్పటికే ఆలస్యమైంది వెళ్లి పడుకోమని చెప్తుంది. మరుసటి రోజు హావ్ తన కథను చెప్పడం ప్రారంభిస్తుంది. జంగ్, హావ్‌లు పిల్లలను తీసుకుని లువా ఇంటికి వెళ్తారు. రాత్రి అక్కడే పడుకుని తెల్లారి ఇద్దరూ కలిసి ప్రతిఘటన పోరాటం నిమిత్తం బయలుదేరతారు. వారు అలా వెళ్లగానే పిల్లల ఏడుపు వినిపిస్తుంది. హావ్ అటు వాళ్లకు లొంగిపోలేక, ఇటు పోరాటానికి అన్యాయం చేయలేక నరకయాతన అనుభవిస్తుంది. చివరకు పోరాటమే తన లక్ష్యంగా భావించి తొత్తుల కంట పడకుండా ఉంటుంది. వారు హావ్, జంగ్‌లను పట్టుకోవడానికి పిల్లలను చిత్రహింసలు పెడతారు. తిండి పెట్టరు. ఆకలికి తట్టుకోలేక థై ఎలుకల్ని కాల్చి తను తిని తమ్ముడికి పెట్టేది. హావ్‌ను పట్టుకోవడానికి పిల్లలకు లేనిపోనివి చెప్పి భయపెట్టేవారు. హావ్ గురించి చెప్పమని థైని టూటూ కొట్టేవాడు. క్వారీ నుంచి వచ్చిన తరువాత అందులో పనిచేసేవారు పిల్లల గురించి అక్కడ జరిగినదంతా చెప్పేవారు. అది విన్నంత సేపూ ఆమె చాలా బాధపడేది. ఆ తర్వాత...

మూలం: బుయ్‌డక్ ఆయ్

తెలుగు: కొల్లి సత్యనారాయణ

కానీ పిల్లల విషయం కొంతకాలం పాటు తెలియకుండా ఉంటే, పిల్లల విషయం తెలుసుకోమని స్నేహితుల ఇంటికివెళ్లి చెప్పేదాన్ని. పిల్లల్ని పెడుతున్న చిత్ర హింసల కథలు వింటే, మళ్లీ ఎంతో బాధపడేదాన్ని. ఆ విధంగా రోజులు గడిచేకొలదీ బాధలు మరిచిపోసాగాను.

తమ్ముణ్ణి తీసుకుని థై ఇంటికి వచ్చినట్లు, నా దగ్గరకు పరుగెత్తుకువచ్చినట్లు కలగనేదాన్ని... సంతోషం పట్టలేకపోయేదాన్ని. వాళ్లను వాటేసుకుందామని చేతులు చాచగానే మెలకువ వచ్చేది. కలగంటున్నానని తెలుసు. అయినా పిల్లల్ని వాటేసుకున్నట్లుగానే వుండేది. ఒళ్లంతా చెమటలు పట్టేవి. మరునాటి ఉదయం వరకూ మనసు కుదుటపడేది కాదు. శత్రువు ఆక్రమించిన ఈ ప్రాంతంలో రాత్రి పొద్దుబోయేవరకు పిల్లల ఏడ్పులు విన్పిస్తూ వుండేవి. నా పిల్లలే ఏడుస్తున్నారని నిద్రలేచి కూర్చునేదాన్ని.

ఒక రోజు శత్రుమూక దాడిచేసి తిరిగివచ్చిన తర్వాత, "మీ అమ్మను కాల్చి చంపాం. అమె తల నరికి సావో చెట్టుకు వేలాడదీశాం. చూడదలచుకుంటే అక్కడికి తీసుకుపోతాం" అని పాపతో చెప్పినట్లు తెలిసింది.

"మా అమ్మ ఎప్పుడో చనిపోయింది. ఆమె ఎవరో అయి వుంటుంది. మా అమ్మ మాత్రం కాదు" అని థై గట్టిగా చెప్పిందట.

ఈ విషయం తెలిసినప్పుడు పెద్ద ఎత్తున నవ్వాను. నేను చనిపోయానని పాప చెప్పడం, పూర్తిగా తన కోర్కెకు విరుద్ధంగా చెప్పిందని నాకు తెలుసు. సైనికుల సలహాపైనే ఆ విధంగా చెప్పిందనీ, కానీ నిజంగా నేను చనిపోయానేమోనని చాలా ఆందోళన పడిందని ఈ సంగతి తెలిపినతను చెప్పాడు. తర్వాత తమ్ముణ్ణి తీసుకుని ఒక చీకటిమూలకు వెళ్లి "అమ్మా, అమ్మా! చనిపోవద్దు, చనిపోతావా?" అని ఏడ్చిందని కూడా చెప్పాడు.

నేను ఏ పరిస్థితుల్లో వున్నానో వూహించుకో. అటువంటి పరిస్థితుల్లో నువ్వు వుంటే నీకూ తెలుస్తుంది. ప్రజల్ని అనేక రకాలుగా బాధలు పెట్టవచ్చు. ఆ కష్టం పురుషులకంటే స్త్రీలను ఎక్కువగా బాధపెడుతుంది. ఇద్దరు పిల్లల్ని కన్నాను. నిత్యం వాళ్లను పెంచి పోషించాను. వాళ్లు నా రక్తమాంసాలు పంచుకుని పుట్టారు. నీకు అర్థం కావడానికి ఇదంతా చెబుతున్నా. చిత్రహింస భరించలేక చివరకు లాంగ్‌హాంగ్ పోలీసు కేంద్రానికి ఒక వుత్తరం రాసి పంపించాను. నేను ఏం రాశానో ఊహించు. నేను ద్రోహినని నీవు అనుకోవచ్చు. నేను అంత కిందకు జారలేదు. "ఆ ఇద్దరూ నా పిల్లలు. వాళ్లను విడిచి పెట్టినా, లేక ఏం చేసినా మీ ఇష్టం. కానీ దయుంచి వాళ్లను కొట్టమాకండి. ఇంక నా విషయం... ఏమైనప్పటికీ లొంగను.... " అని ఆ వుత్తరంలో రాశాను.

అవి ఆ ఉత్తరంలోని షరతులు. ఇప్పుడు ఆ విషయం గుర్తుకు తెచ్చుకుంటే, చాలా హాస్యాస్పదంగా ప్రవర్తించాననుకుంటాను. దయుంచి పిల్లల్ని కొట్టమాకండి! వాళ్లకు హృదయమనేది వుంటే, పిల్లలకు అపకారమే తలపెట్టరు. అలా చేస్తారా? ఎంత పిచ్చిదాన్ని అయిపోయి ఈ వాక్యాలు రాశాను. ఈనాడు ఎవరైనా నన్ను నిందిస్తే, నేను సహించగలను. నాలోని ఆదుర్దాయే నన్ను ఆ విధంగా చేయించింది. శత్రువుకు ఉత్తరం రాయడం శుద్ధ తప్పు. తరువాత ఆ విషయం ఆత్మ విమర్శ చేసుకున్నాను.

ఆ వుత్తరం రాసిన విషయం తెలిసి, డువాంగ్ నన్ను కలుసుకోడానికి ప్రయత్నించింది. మొదటిసారి కలుసుకున్నప్పుడు క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినందుకు నా పట్ల అయిష్టత చూపించింది. పెద్దగా అరవలేదు. కఠినమైన మాటలు అనలేదు. ఆమె నా వంక చూసినప్పుడు, ఆమె కళ్లు ద్వేషంతో నిండివున్నాయి. మౌనంగా నిలబడింది. మాటలేదు. ఒక అర్ధగంట ఆ విధంగా నిలబడింది. ఆ నిశ్శబ్ద వాతావరణం నన్ను భయపెట్టింది. చివరకు ఆమె వెనుకకు వెళ్లి, "డువాంగ్ డువాంగ్ ఆ రకంగా చేయడం నాది తప్పు. నన్ను నిరాకరించుతావా?!" అని నత్తులు కొడుతూ అన్నాను.

డువాంగ్ నా వైపుకు తిరిగి ఏమీ మాట్లాడకుండా నిలబడింది. మంచం దగ్గరకు పరుగెత్తుకెళ్లి ముఖాన్ని చేతులతో కప్పుకుని ఏడ్వసాగాను. కొంచెం సేపటి తర్వాత ఆమె

నెమ్మదిగా వచ్చి నా వెనకాల నిలబడి "ఎందుకు ఏడుస్తావ్? ఊరుకో, ఎప్పుడూ ఏడవకు" అన్న తర్వాత పక్కన కూర్చుని నెమ్మదిగా భుజం మీద చేయివేసింది.

"హెవ్ నాతో ఒక్క మాటైనా చెప్పకుండా ఆ పని చేసినందుకు విచారపడుతున్నాను. నీ బలహీనతకు సిగ్గుపడుతున్నాను"

కళ్లు తుడుచుకుని "అలా ఎందుకు చేశానో ఇప్పటికీ నాకు తెలియదు. కానీ ఆ వుత్తరంలో నేనేమీ రాయలేదు. పిల్లల్ని వదిలిపెట్టినా, చంపినా మీ ఇష్టం. వాళ్లను మాత్రం కొట్టకండి. ఏ పరిస్థితుల్లోనూ మీకు నేను లొంగను" అని కొద్ది మాటలు రాశాను. అంతే అని సమాధానం చెప్పాను.

నా ముఖాన్ని తన వైపుకు తిప్పుకుని....

"నీ మీద నాకు విశ్వాసం వుంది. ఇతరులెవరైనా ఈ విషయం వింటే నిన్ను నమ్ముతారనుకుంటున్నావా?" అన్నది డువాంగ్.

విచారంతో కలవరపడి తలొంచుకున్నాను. "ఉత్తరం నన్ను ఇంత ఇబ్బందిలో పెడుతుందని వాస్తవంగా అనుకోలేదు. ప్రజలు గనుక నమ్మకపోతే దానిని నేను భరిస్తాను. ఇప్పటి నుండి గ్రామాల్లోని పార్టీ స్థావరాల విషయం శత్రువులకు తెలిసినా ఆ సమాచారాన్ని నేను అందించానని పై కమిటీ బాధ్యులు అనుకున్నా అందుకు పూర్తి బాధ్యత నేను వహిస్తాను" అన్నా.

డువాంగ్ నావంక చూసి తలూపి "నీవు చాలా ధైర్యవంతురాలవు. అందుకు నిన్ను అభినందిస్తాను" అంది నవ్వుతూ.

"నన్ను అభినందిస్తావా? ఎందుకు?" అని అడిగినా ఆమె సమాధానం చెప్పలేదు. నన్ను దగ్గరకు గుంజుకుని "సరే ఫర్వాలేదు. భయపడకు. అర్థం చేసుకుని ఇకముందు మరింత జాగ్రత్తగా వుండు. ఇంక వుత్తరం విషయం, అందులో ఏముందో నాకు తెలుసు. విప్లవ కార్యక్రమాల్లో, అందులోనూ శత్రు ఆక్రమిత ప్రాంతంలో ప్రచారం చేసే సమయంలో ముందు తెలుసుకుని అన్నింటికీ సిద్ధంగా వుండాలనే విషయం మనసులో పెట్టుకో. నువ్వు రాసిన ఉత్తరంలో 'నేను లొంగను' అనేది నువ్వు ప్రతిఘటన పోరాటంలో పాల్గొంటున్నావని అంగీకరించడం కాదా? అని అంది.

"ఏమైనా వాళ్లకు విషయం తెలుసు కదా" అన్నా సమాధానంగా.

డువాంగ్ నన్ను మధ్యలోనే ఆపి "తెలుసని ఒప్పుకుందాం. కానీ శత్రువుకు నిన్ను గురించి అస్పష్టమైన అభిప్రాయం మాత్రమే వుంది. ఈ వుత్తరం రాయడం ద్వారా దాన్ని గట్టిపరిచావు. ఏమంటావ్? అంతేనా?" అని అడిగింది.

డువాంగ్ మాటలువిని, చెప్పే సమాధానం లేక ఊరుకున్నాను. తన జేబులో నుండి ఒక కాగితం ముక్కను తీసి "చూడు, ఇదేనా నువ్వు రాసిన వుత్తరం?" అంటూ నా చేతికిచ్చింది.

ఆ కాగితం తీసుకోడానికి నేను తొందరపడ్డాను. మొదట చూడగానే ఆశ్చర్యంతో స్తంభించిపోయాను. అది నేను రాసిన ఉత్తరమే.

"అవును నేను రాసిందే! ఇదెలా జరిగింది? అదెక్కడ దొరికింది?" అని పెద్దగా అన్నా.

అది నాకు తిప్పి పంపించారు. క్వారీలో పోలీసు కేంద్రం నిర్మించడానికి హీప్‌లో నుండి వెళ్తున్న అతనికి ఈ వుత్తరం ఇచ్చి పంపావు కదూ?! అతను ఆ ఉత్తరం టూటూకు ఇవ్వమని సైనికుని భార్యకు ఇచ్చాడు. అయితే మన తరుపున పనిచేస్తున్న సైనికుని భార్య ఆమె. శత్రువుకు సమాచారం అందించే ఉత్తరం అని అనుమానించి ఆ వుత్తరాన్ని రహస్యంగా జిల్లా కమిటీకి పంపించింది. ఉత్తరంలో సమాచారం ఏమీ లేదని, పిల్లల గురించి మాత్రం వుందని జిల్లా కమిటీ ఆ వుత్తరాన్ని నాకు పంపించింది.

ఉత్తరం పక్కన పడేసి "ఇంతటితో అది మర్చిపోదాం" అంది.

అప్పుడు గానీ నేను మనిషిని కాలేకపోయాను. "హెవ్ ఈ విషయంలో నువ్వు బాధపడుతున్నావని నాకు తెలుసు. పట్టీపట్టనట్టు వుండకుండా చాలా ఆందోళన పడుతున్నావు. దాన్ని ఏదో విధంగా పరిష్కరించాలని ప్రయత్నించాను. మంచి పద్ధతేమిటంటే పిల్లల్ని అక్కడ నుండి తీసుకుపోవడమే"

ఉద్రేకంతో కళ్లు పెద్దవి చేసి డువాంగ్ వంక చూశా. ఆమె తలూపి,

"అంతకంటే మరొక మార్గం లేదు. ఈ సూచనను జిల్లా కమిటీ ముందు పెట్టాను. వాళ్లు అంగీకరించారు. ఇప్పుడు నీ ఆలోచనేమిటి?" అని అడిగింది.

నేనేమి ఆలోచిస్తాను? పిల్లలు విడుదల అవుతారనే ఆశతో సంతోషంలో మునిగిపోయాను. ఇటువంటి కుటుంబ వ్యవహారంలో పై కమిటీ ఆందోళన పడుతుందని, పరిష్కారానికి పూనుకుంటుందని నేనెన్నడూ ఆలోచించలేదు. అందువల్ల ఆ మాట వినగానే ఆశ్చర్యపోయాను.

"నువ్వు చెప్పింది నిజమేనా?" సంతోషంతో అడిగాను.

"ఎందుకు కాదు?"

"అది చాలా కష్టంతో కూడుకున్న వ్యవహారం. శత్రువుతో పోరాటంలో సైన్యం, గెరిల్లాలు రాత్రింబవళ్లు నిమగ్నమైవున్నారు. ఈ విషయంలో నాకు సహాయం చేయడానికి వాళ్లను ఉపయోగించకూడదు"

"నువ్వు ఇతరులకు సహాయం చేసినట్లుగానే నీకు, పిల్లలకు అన్ని రకాలుగా సహాయం చేయాలనుకున్నారు"

పైకమిటీ వేసిన ప్లాను జయప్రదమౌతుందనే విశ్వాసంతో ఉండడం మినహా ఏమి చెప్పాలో నాకు తోచలేదు. కానీ ఆందోళన నన్ను వెంటాడుతూనే వుంది. ప్రమాదం గురించి భయం ఏర్పడింది..."

ఈ విషయం చెబుతూ వుండగా ఇంక ఓపిక పట్టలేక "ప్లాను అమలు జరిపారా? పిల్లలు ఏమయ్యారు? రక్షింపబడ్డారా?" అని ఆదుర్దాగా హెవ్‌ను అడిగాను.

అవునన్నట్లు తలూపి, మాట్లాడకు అన్నట్లుగా చేతితో సైగ చేసింది.

"అవును నా పిల్లల్ని రక్షించారు. ఈ బాధను నేను ఎక్కువకాలం భరించడం కష్టమని జిల్లా కమిటీ బాధ్యులు గెరిల్లా దళాలను కోరారు. వారిని బయటికి తీసుకురావడం అంత కష్టమైన పనేమీ కాదు. ఆ సమయంలో మాకు తోడ్పడిన శత్రు శిబిరంలోని సైనికులకు ధన్యవాదాలు తెలపాలి. పోలీసుక్యాంప్ అవతలి వైపుకు వెళ్లి రొయ్యల్ని కొనుక్కురమ్మని థైని పంపించసాగారు. ఆ రకంగా చాలాకాలం గడిచింది. థై బయటికి వెళ్లింది. అయితే తనను రక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పాపకు తెలియదు. రొయ్యలమ్మే వాళ్లంతా గెరిల్లాలే. పిల్లలు కనపడగానే పట్టుకుని వీపుమీద వేసుకుని పరుగెత్తారు. భయంతో పిల్లలు అరవసాగారు. ఐరన్‌బ్రిడ్జి దాటి హీప్‌లో తోటలోకి పరుగెత్తారు. అప్పటికి గానీ శత్రువుకు తెలియలేదు. అయితే సమయం మించిపోయింది.

"ఆ రోజు సాయంత్రం వాళ్లను కలవడానికి శాండ్‌హిల్ వద్దకు వెళ్లాను. అక్కడికి వచ్చారు. నేను ఎంతగా చలించిపోయానంటే, వాళ్లను చూడగానే అమాంతం వాళ్లిద్దరినీ గుండెకు హత్తుకున్నాను. మాటలేదు. కళ్లెంట నీటిబొట్టు రాలలేదు. మళ్లీ ఎవరన్నా తీసుకుపోతారేమో అన్న భయంతో వారిని విడిచి పెట్టకుండా వుండిపోయాను"

ఆమె మాట్లాడుతుండగా సంతోషం ఆమె ముఖంలో చిందులు వేసింది. ఎంతో బాధతో వున్నవారు బాధనుండి విముక్తి కాగానే నవ్వే మాదిరిగా ఆ నవ్వు వుంది. ఎన్నో చలిరోజులు గడిచిన తర్వాత స్వస్థలం నుండి వచ్చిన స్త్రీ పెదవులపై ఇప్పుడు అలాంటి నవ్వు చూడగలిగాను. నేనూ సంతోషంతో ఉప్పొంగిపోయాను. ఆ నవ్వు నా హృదయంలో నృత్యం చేస్తున్నట్లుగా ఫీలయ్యాను.

పిచ్చిపిల్లలు... అంటూ తిరిగి ప్రారంభించింది.

"పోలీసు క్యాంపులో నాలుగు నెలలు వుండే సరికి బరువుతగ్గి నల్లబడిపోయారు. బట్టలన్నీ చిరిగిపోయాయి. మట్టికొట్టుకుని మురికిగా వున్నాయి. వాళ్లను హీప్‌మీలోని హాయ్ ఇంటికి తీసుకుని వెళ్లి "హాయ్, హాయ్... ఇదుగో పిల్లలు" అంటూ అరిచాను.

(ఇంకా వుంది)

సావిత్రి

ఎన్.టి.రామారావు

శ్రీశ్రీ

అక్కినేని నాగేశ్వరరావు


సూర్యకాంతం

'అల్లూరి సీతారామరాజు'లో పార్టీనంతా పెట్టేశానన్నాడు!

హైదరాబాదు సారథీ స్టూడియోలో షూటింగు అనుకున్నాక తరలి వచ్చిన నిర్మాణ సంబంధమైన మొదటి వ్యక్తిని నేనే. అప్పట్లో ఇక్కడ స్టూడియోలంటే జనంలో అంతగా అవగాహన వుండేది కాదు. స్టూడియో అంటే మామూలు ఫోటో స్టూడియో అనుకునేవారు. సినిమాల్లో జూనియర్ ఆర్టిస్టు వేషాల కోసం ఎవరూ దొరికే వారు కాదు. అలాటి సమయంలో పని గట్టుకుని సినిమా షూటింగుల గురించి, నటులుగా పేరు తెచ్చుకుంటే కలిగే లాభాల గురించి అదే పనిగా ప్రచారం చేయించాను. ఎవరైనా చురుగ్గా చలాకీగా వున్న అమ్మాయిని సినిమాల్లో పనిచేయడానికి ఒప్పించాలంటే తల ప్రాణం తోకకు వచ్చేది. దీని వల్ల పేరు ప్రఖ్యాతులకు అవకాశం వుండటమే కాక ఏ పనిచేసినా బాగా ప్రతిఫలం వుంటుందని చెప్పాము. ఆ తర్వాత సారథీ స్టూడియోలో నటీనటుల ఎంపిక మొదలెడితే పెద్ద క్యూ! అంతకు ముందున్న అపోహలు తొలగిపోగానే జనం తరలివచ్చారన్న మాట.. అని వివరించారు **పరుచూరి హనుమంతరావు** గారు ఇటీవల ఒక సందర్భంలో. ప్రపంచ ప్రసిద్ధ ముద్రణాలయం ప్రగతి ఆర్ట్ ప్రింటర్స్ వ్యవస్థాపక అధినేతగా సుపరిచితుడైన పరుచూరి వాస్తవంలో ప్రజా కళాకారుడు, ప్రజా ఉద్యమ కార్యకర్త. తెలంగాణా సాయుధ పోరాట కాలంలో అనేక నిర్బంధాలు భరించిన వ్యక్తి. అన్ని రకాలైన అభ్యుదయవాదులకు అండగా నిలిచే సహృదయుడు. అయితే సినిమా రంగంలో ఆయన అనుభవాలు జ్ఞాపకాలు ప్రత్యేకించి ఆసక్తిగా సాగాయి.

సావిత్రి గొప్ప నటి మాత్రమే కాదు. మనిషిగా ఎంతో అభిమానంగానూ వుండేది. ఖర్చు విషయంలో వెనుకాడటం ఆమెకు తెలియదు. ఒకసారి కొత్తగా వరల్డ్ మొబైల్ కారు విడుదలైంది. సావిత్రి దాన్ని నడిపి చూస్తానంది. సరేనని వెనక సీట్లో కూచుంటే శరవేగంగా నడిపింది. కారు ఎర్రగడ్డ పరిసరాలు చేరేసరికి బాబాయి నాకీ కారు కావాలంది.. ఖర్చు రు.70 వేలు అవుతుందన్నా క్షణమైనా ఆలోచించలేదు. ఇంకేం చేస్తాను? అప్పటికప్పుడు ఎలాగో రు.20 వేలు అడ్వాన్సు కట్టి తర్వాత మిగిలిన సొమ్ము సర్దుబాటు చేయాల్సి వచ్చింది.

***

రామారావు, నాగేశ్వరరావులు రావడం వల్లనే మన పరిశ్రమకు క్రమశిక్షణ అలవడింది. లేకపోతే అరాచకంగానూ అయోమయంగానూ వుండేది. వాళ్లు పద్ధతులు ప్రవేశపెట్టారు. సమయానికి ముందే వచ్చేవారు. పెద్ద హీరోలు వస్తున్నారు గనక ఇతరులు వచ్చినట్టు రాకతప్పేది కాదు. తమ రెమ్యూనరేషన్ను కూడా పరిమితుల్లో వుంచుతూ పరిశ్రమ నాలుగు కాలాలు నడిచేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కనకనే తెలుగు పరిశ్రమ వర్ధిల్లింది..

***

రామారావు క్రమ శిక్షణ కఠోరమైంది. ఆయన ఎంత పెద్ద డైలాగులైనా పట్టేసేవాడు. తెల్లవారుఝామునే లేచి సిద్ధమై పోయేవాడు. తిండి ఎలా తినేవాడంటే ఆశ్చర్యమేస్తుంది. ఒక పోలిక చెబుతాను. ఒకసారి శ్రీశ్రీతో కలసి హోటల్కెళ్లాము. ఆయనకు బాసుంది అంటే భలే ఇష్టం. హోటల్కు వెళ్లగానే ఏం ఆర్డర్ చేస్తారు అని అడిగాడు. మీరే చెప్పండి అంటే బాసుంది చెప్పాడు. "ఒక్క బాసుంది తింటే రోజంతా తిండి తిననవసరం లేదు హనుమంతరావు" అని ఎంతో తృప్తి పడిపోయాడు. తర్వాత నేను అక్కడి నుంచి ఎన్టీఆర్ షూటింగుకు వెళ్లాను. ఆయన అరకిలో బాసుంది కావాలి అన్నాడు. తెచ్చిస్తే ఒక్క దెబ్బతో తినేశాడు. సింగిల్ బాసుందితో సరిపెట్టుకున్న శ్రీశ్రీ తిండికీ దీనికీ తేడా తమాషాగా కనిపించింది.

ఇంకోసారి వున్నఫలాన బయిటికి వచ్చి అరకిలో తేనె కావాలన్నాడు. అప్పటికప్పుడు ఎక్కడ దొరుకుతుంది? ఎలాగో తంటాలు పడి తెచ్చాను. ఆపకుండా తాగేశాడు. ఆయనకు అంత హరాయింపు వుండేది(ఈ విషయం ఈ వ్యాస రచయిత సందర్భవశాత్తూ లక్ష్మీ పార్వతికి చెబితే ఆయన ఒకేసారి పాతిక మిరపకాయ బజ్జీలు తినేవాడని జోడించారు). కష్టం కూడా అలాగే చేసేవాడు. ఎంత బరువైన ఆభరణాలైనా మోసేవాడు. వారంలో ఒకరోజు తప్పక నేలపైన పడుకునేవాడు.. తనతో వున్నవారికి వేషాలు ఇప్పించేలా చాలా శ్రద్ధ తీసుకునేవాడు.


పరుచూరి హనుమంతరావు

***

శ్రీశ్రీకి మతి స్థిమితం తప్పినపుడు

నేను దగ్గర వుండేవాణ్ణి. ఆ రోజుల్లో ఏదేదో చదివేసేవాడు. అనర్గళంగా అప్పచెప్పేవాడు. అయితే అసంబద్ధంగానూ వ్యవహరించేవాడు. ఒకసారి నన్ను పిలిచి దేవుడికి మొక్కు అన్నాడు. ఆయన ఎంతటి హేతువాది అనేది అందరికీ తెలిసినా అప్పటి మనస్థితి అది. అయితే నేను నాస్తికుణ్ని మొక్కను అన్నాను. అయితే నాకు మొక్కు, నేను దేవుడికి మొక్కుతాను, అప్పుడు నీవు మొక్కినట్టే అవుతుంది కదా అని తర్కం చెప్పాడు. అలాటి బాధాకర స్థితిలోనూ ఆయనలో వాదనా పటిమను చూసి ఆశ్చర్యపోయాను.

❖❖❖

తాపీ ధర్మారావు గారిని అందరూ తాతాజీ అంటారు. కారణం ఏమిటంటే మొదట్లో తెలుగు సినిమా స్క్రిప్టులు రాయడం ఆయనే ప్రారంభించారు. దానికి సంబంధించిన ప్రక్రియలు ప్రవేశపెట్టారు. ఆయన కుమారుడు తాపీ చాణక్య గొప్ప దర్శకుడుగా పేరు తెచ్చుకున్నాడు. పెద్ద పెద్ద నటులతో చిత్రాలు తీసి ఘన విజయాలు సాధించారు. వాస్తవానికి నిర్బంధం కారణంగా మద్రాసు చేరిన ప్రగతిశీల వాదులు తెలుగు సినిమాను చాలా విధాల అభివృద్ధి చేశారు. ఒక విధంగా వరవడి పెట్టారు. దర్శకులు తాతినేని ప్రకాశరావు, వి.మధుసూదనరావు, ప్రత్యగాత్మ వంటి వారంతా ఆ కోవలో వారే. ప్రజానాట్యమండలి నిర్మాత రాజారావు పుట్టిల్లుతో అనేక మంది పరిచయమయ్యారు. ముఖ్యంగా జమున, అల్లు రామలింగయ్య వంటి వారు. రాజబాబు తొలి దశ నుంచి నాకు తెలుసు. ఒక సినిమాలో ఎలాగైనా రెండు డైలాగులు పెట్టించాలని అతను అడిగిన రోజులు నాకు గుర్తున్నాయి.

❖❖❖

వోగిరాల రామచంద్రరావు నాకు బాగా సన్నిహితుడు. మొదటి నుంచి కమ్యూనిస్టు భావాలతో సంబంధం వున్న వ్యక్తి. కృష్ణ చిత్రాలకు పనిచేస్తూ పేరు తెచ్చుకున్నాడు. అయితే అల్లూరి సీతారామరాజు స్క్రిప్టు ఎంతో శ్రద్ధగా తయారు చేసుకున్నాడు. దాని గురించి గొప్పగా చెప్పి సంతోషించేవాడు. 'హనుమంతరావు పార్టీనంతా ఈ సినిమాలో పెట్టేశానయ్యా, చూస్తావుగా' అని ఎంతో ఆనందపడేవాడు. తెలంగాణా సాయుధ పోరాట కాలంలో కొరియర్లు, రహస్య జీవితం, ప్రజల చైతన్యం, నాయకులను కాపాడుకోవడం వంటివన్నీ దాంట్లో చాలా బాగా ఇమిడ్చి గొప్పగా తీశాడు. అయితే దురదృష్టం- ఆ సినిమా ఆఖరి దశలో వుండగా చనిపోయాడు. బతికి వుంటే దాంతో అగ్రశ్రేణిని అందుకునేవాడని నిస్సందేహంగా చెప్పొచ్చు. అయితే ఆ చిత్రానికి ఎంత పేరొచ్చిందో అందరికీ తెలుసు. (అల్లూరి సీతారామరాజు చిత్రం కాట్రగడ్డ శ్రీనివాసరావు గారు సుందరయ్య గారికి దగ్గరుండి చూపించారు. ఆయన దాన్ని బాగా మెచ్చుకోవడమే గాక చూడమని కార్యకర్తలకు కూడా చెప్పారు)

❖❖❖

డబ్బింగ్ చిత్రాలకు రచన చేయడంలో శ్రీశ్రీని మించిన వారు లేరు. అక్కడ పెదాల కదలికను బట్టి రాసేయాలి. భాష మీద గొప్ప పట్టుండటం వల్లనే అది సాధ్యమైంది. ఆయన రెండు చేతులా రాసిన రోజులున్నాయి. ఈ విషయంలో సరోజా శ్రీశ్రీ కూడా ఆయనకు సహాయపడింది. శ్రీశ్రీకి ఎంత విశ్వాసమంటే ఒకసారి యథాలాపంగా మాట్లాడుతూ "ఈ పని చాలా కష్టమయ్యా, నా లాగా విశ్వనాథనైనా రాయమను చూద్దాం" అన్నాడు. నిజంగానే ఈ విషయంలో ఆయనకు ఎదురు లేదనుకునేవారు.

❖❖❖

సూర్యకాంతం గయ్యాళి పాత్రలు వేసినా చాలా మంచిగా వుండేది. ఆమె షూటింగుకు వస్తే చాలు, రకరకాల వంటలు తీసుకొచ్చేది. అడిగి మరీ పెడుతుండేది. ఆమెకు వంటలంటే చాలా ఇష్టం, బాగా చేయగలిగేది కూడా. అందుకే సూర్యకాంతం షూటింగు అంటే అందరూ తిండి గురించి అనుకునే వారు.

❖❖❖

హైదరాబాదులో మొదట్లో తెలుగు సినిమాలు బాగా ఆడేవి కావు. 'రోజులు మారాయి' ఇక్కడ శతదినోత్సవం చేసుకున్న మొదటి చిత్రం. అది పూర్తిగా అభ్యుదయ దృక్పథంతో తీసిందే. అలాగే తాతినేని ప్రకాశరావు 'పల్లెటూరు' కూడా. నేను షూటింగు పనులు చేయడం తప్ప వేషాలు వేసేపని పెట్టుకోలేదు. 'సంసారం' చిత్రంలో ఒక వేషానికి ఎవరూ దొరక్కపోతే నాకు మేకప్ చేశారు. 'బాగానే వున్నాడే... కానివ్వండి' అన్నాడు. అలా నేను తెరపైన కూడా పాత్రలు వేశాను. మొత్తంమ్మీద తెలుగు సినిమా వికాసానికి కమ్యూనిస్టుల దోహదం చాలా గొప్పది. దర్శకులుగా నటులుగా రాణించిన వారు చాలా మంది కాగా రచయితలు అనేక మంది ఈ స్రవంతి నుంచే వచ్చారు. టి.చలపతి రావు సంగీత దర్శకుడుగా బాగా పేరు తెచ్చుకున్నారు. తర్వాత కాలంలో కూడా వారు రాజకీయంగా అభిమానం నిలుపుకోవడానికే ప్రయత్నించారు. అయితే అక్కడ వత్తిళ్లు, పోటీల తీరు వేరు. అందులో తట్టుకుని నిలబడటం చిన్న విషయం కాదు. నేను చాలా వరకూ వారితో సంబంధాలు పెట్టుకుంటూ రాజకీయ చైతన్యం నిలబెట్టడానికి ప్రయత్నించేవాణ్ణి.

సోవియట్ నాయకుడు కృశ్చేవ్ వచ్చినపుడు మద్రాసులో సినిమా నటులతో ప్రగతిశీల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయించాము. మొదట ఆసక్తి లేని వారు కూడా తర్వాత కలసి వచ్చారు. అయితే "వారు హడావుడిలో వున్నారు. అన్నీ చూడరేమో" అని కొందరికి సందేహం వుండింది. నేనొక చిట్కా చెప్పాను. ముందు తెర లేపేయండి. విదేశీ అతిథులు తెర లేచిన తర్వాత వెళ్లరు అన్నాను. అలాగే చేశారు. నాయకులు ఆఖరి వరకూ వుండటమే కాదు, చాలా మెచ్చుకుని వెళ్లారు.

1955 ఎన్నికల పోరాటంలో రాళ్లు పడుతున్నా జి.వరలక్ష్మి వంటి వారు ఎంతో ధైర్యంగా సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. వాటన్నిటిలోనూ పాలుపంచుకోవడం తల్చుకుంటే చాలా గర్వకారణం అనిపిస్తుంది.

- తెర

చూద్దామా

మైమరపించే మైనపు బొమ్మల మ్యూజియం

విన్‌స్టన్ చర్చిల్

మీకు మైకేల్ జాక్సన్‌తో ఫొటో దిగాలని ఎప్పటినుంచో కోరికగా వుందా? హిట్లర్ ఎదురుగా దర్జాగా కుర్చీలో కూర్చుని కాఫీ తాగాలని వుందా? విక్టోరియా మహారాణి కళ్లల్లోకి కళ్లు పెట్టి చూస్తూ వుండిపోవాలనుందా? అయితే లండన్‌లో మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియమ్ దర్శించాల్సిందే. అక్కడ ఒక పక్క ప్రముఖ చిత్రకారుడు పికాసో కుర్చీలో కూర్చుని కనిపిస్తాడు. మరో పక్క ఓ అందమైన యువతి పట్టుపరుపుల మీద సేద తీరుతుంటుంది. ఇందిరా, రాజీవ్‌లు కుశలప్రశ్నలు వేస్తారు. మార్లిన్ మన్రో తన మధురమైన గొంతును వినిపిస్తున్నట్లుంటుంది. మైకేల్ జాక్సన్ మైక్‌తో దర్శనమిస్తాడు. నాటి రాజులు, రాణులు తమ వైభవాన్ని ప్రదర్శిస్తారు. అంతే కాదు అక్కడ వళ్లు గగుర్పొడిచే భీకర యుద్ధాలను సైతం తిలకించొచ్చు. అదే ప్రపంచదేశాల పర్యాటకులనూ ఆకర్షిస్తున్న అత్యద్భుతం... 'మేడమ్ టుస్సాడ్ వ్యాక్స్ మ్యూజియం'. మరి పైన చెప్పుకున్నవన్నీ ఈ మ్యూజియంలోని మైనపు బొమ్మలే!



ఐశ్వర్యారాయ్

సృష్టికి ప్రతిసృష్టిని తలపించే ఆ మైనపు బొమ్మలను చూసి విస్తుపోనివారుండరు. లండన్‌లో సందర్శనీయ స్థలాల్లో ముఖ్యంగా చెప్పుకోవలసింది ఈ మ్యూజియమే. జీవకళ ఉట్టిపడుతూ సజీవంగా గోచరించే ఆ విగ్రహరూపాలను చూసినవారు తమ దృష్టిని మరల్చుకోవడం కొంచెం కష్టమైన పనే.

200 సంవత్సరాల చరిత్ర గల ఈ మ్యూజియంలో ఎన్నో వింతలు, విశేషాలు దాగి ఉన్నాయి. ఇంగ్లండులో మేడమ్ టుస్సాడ్ రూపొందించిన మైనపు బొమ్మలు చూడని వారుండరు. ఆమె తన మైనపు బొమ్మలను అన్ని ప్రాంతాలకూ తిరిగి ప్రదర్శించేది. జనం ఆమెకు బ్రహ్మరథం పట్టేవారు. 30 సంవత్సరాల పాటు ఊరూరా తిరిగి విసిగిపోయిన మేడమ్ టుస్సాడ్ తన కళాఖండాలకు స్థిరంగా ఒక మ్యూజియంను ఏర్పాటు చేయాలనుకుంది. ఆ సంకల్పంతోనే అద్భుతమైన మేడమ్ టుస్సాడ్ మైనపు బొమ్మల మ్యూజియం రూపుదిద్దుకుంది. 1835లో ఈ మ్యూజియంను ప్రారంభించారు. నాటికి మేడమ్ టుస్సాడ్ వయసు 74 సంవత్సరాలు.

క్వీన్ ఎలిజబెత్

తాను నిర్వహణా భారం మోయలేననుకున్న సమయంలో దాని బాధ్యతను తన కుమారులకు అప్పజెప్పింది. మైనపు బొమ్మలను సృష్టించడంలో తన తోటి వారికి శిక్షణ ఇప్పించి తాను నెమ్మదిగా బొమ్మలను రూపొందించడం మానేసింది. మరి కొద్ది సంవత్సరాల్లో మరణిస్తాననగా స్వయంగా తన మైనపు బొమ్మనే రూపొందించుకున్నారు. నేటికీ ఆమె నిలువెత్తు మైనపు బొమ్మ సందర్శకులను అలరిస్తోంది. తర్వాత 1850వ సంవత్సరంలో ఆమె తన ఆస్తినీ, మ్యూజియాన్ని కుమారులకు అప్పజెప్పి కన్నుమూసింది. ఆ తర్వాత చాలా కాలం వరకు ఆమె కుమారులే దాని నిర్వహణాబాధ్యతలను చూశారు.

ఈ మ్యూజియంలో అనేక విభాగాలున్నాయి. వాటిలో చరిత్రలో చెప్పుకోదగ్గ ప్రముఖులను నిజంగా చూస్తున్నామా అనిపించే మైనపు మూర్తులు ఉంటాయి. ఇంకా చరిత్రలో చెప్పుకోదగ్గ ముఖ్యమైన ఘట్టాలను కూడా మైనపు దృశ్యాలలో భద్రపరిచారు. మూడో రిచర్డ్, విక్టోరియా మహారాణి, ఇతర రాణులు, రాజుల ప్రతిమలు, క్రీడాకారులు, సినీ తారల మూర్తులు, చర్చిల్, గోర్బచేవ్ వంటి రాజకీయ నాయకుల శిల్పాలు మైనంతో రూపుదిద్దుకుని ఉంటాయి. మార్లిన్ మన్రో, ఎల్విస్ ప్రెస్లీ వంటి వారి రూపాలు కూడా ఇక్కడ మైనంతో దర్శనమిస్తాయి. అగాథా క్రిస్టీ లాంటి రచయిత్రితోపాటు ఇతర ప్రముఖ రచయితలు ఇక్కడ కొలువు తీరి ఉంటారు.

... కొత్తవి చేరుతూ ఉంటాయి

మేడమ్ టుస్సాడ్ మ్యూజియంలో పాత బొమ్మల స్థానంలో కొత్తవి చేరుతూనే ఉంటాయి. కాలంతో పాటు మనుషుల రూపాలలోనూ వస్తున్న మార్పులకనుగుణంగా కొత్త మైనపు బొమ్మలను చూడాలని అనుకునేవారూ ఉంటారు. అందుకే టుస్సాడ్స్ మ్యూజియం కళాకారుల సహాయసహకారాలతో కాలానుగుణమైన మార్పులతో మైనపు బొమ్మలను తయారుచేస్తూ ప్రేక్షకులను ఆకర్షిస్తుంటారు. ఈ విధంగానే విన్‌స్టన్ చర్చిల్ 13 సార్లు మోడల్‌గా వ్యవహరించి 13 సార్లూ తన విగ్రహాన్ని అప్పటికనుగుణంగా ప్రతిష్ఠింపజేసుకున్నారు. అలాగే బ్రిటీష్ ప్రధాన మంత్రి మార్గరెట్‌థాచర్ మైనపు బొమ్మను ఇప్పటికి నాలుగు సార్లు మార్చారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది.

ఎంతటి గొప్పవారైనా...

ఎంతటి గొప్పవారైనా సరే ఈ మ్యూజియంలో మైనపుమూర్తిగా అవతారమెత్తడమంటే ఒక ఘనతగా భావిస్తారు. ఈ మ్యూజియం వారు కోరగానే మోడల్స్‌గా ఉండడానికి ఒక క్షణం కూడా ఆలోచించకుండా ఒప్పేసుకుంటారు. ఆ కళాకారులకు అందుకు కావలసిన తమ సహాయసహకారాలను అందిస్తారు. అంతేకాదు తమ ప్రతిమకు సహజత్వం రావాలని తాము ధరించే దుస్తులను, వస్తువులను కూడా ఇస్తుంటారు. రచయిత్రి అగాథా ఆ విధంగానే తన మైనపు బొమ్మలో సజీవ కళ ఉట్టిపడాలనే ఉద్దేశ్యంతో తనకు ఎంతగానో ఇష్టమైన దుస్తులను మ్యూజియం వారికి ఇచ్చింది. అదే విధంగా ప్రముఖ హాలీవుడ్ చిత్రదర్శకుడు ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ తను ధరించే సూట్‌ను మాత్రమే కాకుండా టోపీ, పైపులను కూడా మ్యూజియంకు అందించారు. టెన్నిస్ క్రీడాకారిణి మార్టినా నవ్రతిలోవా, ప్రసిద్ధ గోల్ఫ్ ఛాంపియన్ సావిరియానో బాలిస్టెరోలూ ఇలాగే తమ వస్తువులు, దుస్తులు కూడా ఇచ్చారు.

మన మాజీ ప్రధానులైన ఇందిరా, రాజీవ్ గాంధీలు కూడా తమ మైనపు

మైఖేల్ జాక్సన్

బొమ్మలో జీవకళ ఉట్టిపడేందుకు సహాయసహకారాలను అందించారు. కళాకారుల ఎదుట మోడల్స్‌గా కూర్చున్నారు. తమ శరీర కొలతలను ఇచ్చారు. అంతేకాదు తాము వాడుకునే దుస్తులనూ మ్యూజియం వారికి సమర్పించారు.

మైనపు దృశ్యాలు

చరిత్రలో జరిగిన ప్రముఖ సంఘటనలలో కొన్నింటికి మైనంతో దృశ్యరూపం కూడా ఇచ్చారు. టాబ్లూ అనే విభాగంలో రూపొందించిన ఈ దృశ్యాలు సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.

గైఫాక్స్ అనే ఆసామి 1605వ సంవత్సరంలో లండన్‌లోని పార్లమెంటు హౌస్‌ను తుపాకీ మందుతో పేల్చేయాలని ప్రయత్నం చేశాడు. ఆ ప్రయత్నానికి 'తుపాకీ మందు కుట్ర' అని చరిత్రలో పేరు వచ్చింది కానీ ఆ ప్రయత్నం ఫలించలేదు. తర్వాత పోలీసులు గైఫాక్స్‌ను అరెస్టు చేసి మరణ శిక్ష విధించారు. మైనంతో రూపొందించిన ఆ దృశ్యాలను చూస్తుంటే నాటి వాస్తవ దృశ్యం చూసిన అనుభూతిని పొందుతారు. గైఫాక్స్‌ను అరెస్టు చేసినప్పుడు, ఉరితీయబోయే ముందు ఆయన ముఖ కవళికలు ఆత్మకథ కొట్టొచ్చినట్టుగా మనం చూడొచ్చు.

స్లీపింగ్ బ్యూటీ

టాబ్లాక్స్ విభాగంలో అందరినీ ఆకర్షించేది స్లీపింగ్ బ్యూటీ. 1765వ సంవత్సరానికి చెందిన ఫ్రాన్సు రాజు 15వ లూయీ ప్రియురాలు మేడమ్ డుబారీ విశాలమైన పట్టె మంచంలో పట్టు పరుపుల మీద సుందరమైన స్వప్నాలను దర్శిస్తూ నిద్రపోతున్న దృశ్యం అది. ఎలక్ట్రిక్ సిస్టమ్‌తో నడిచే ఈ మైనపు బొమ్మ ఛాతి పైకి కిందకి కదలడం వల్ల అది బొమ్మ కాదు మనిషే అనే భ్రాంతికి గురవుతారు సందర్శకులు. ఇదొక్కటే కాదు మరెన్నో చిత్రవిచిత్రాలు సందర్శకులను సంభ్రమాశ్చర్యాలను కలిగిస్తాయి.

మ్యూజియంలో అగ్నిప్రమాదం

సందర్శకులను ఇంతగా అలరించే ఈ మ్యూజియంకు కొన్ని విపత్తులూ ఎదురయ్యాయి. 1925వ సంవత్సరంలో జరిగిన అగ్నిప్రమాదంలో మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో మ్యూజియంలోని మైనపు బొమ్మల్లో చాలావరకు కరిగిపోయాయి. దీంతో మ్యూజియం ఇక మూతపడ్డట్టే అని అందరూ విచారపడ్డారు. కానీ దాని నిర్వాహకులు పట్టుదలతో శ్రమించి మూడు సంవత్సరాల్లో మ్యూజియంకు యథాస్థితిని తీసుకురాగలిగారు. అయితే మ్యూజియం బేసుమెంటులో ఉన్న బొమ్మలు భద్రంగా ఉండడంతో త్వరగా పునర్నిర్మించగలిగారు.

వ్యక్తి ఆకారవిశేషాలకనుగుణంగా...

టుస్సాడ్ కళాకారులు ఒకరి విగ్రహరూపాన్ని రూపొందించదలచుకున్నప్పుడు ముందుగా ఆ వ్యక్తిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తారు. ఆ మనిషి కచ్చితమైన ఎత్తు, పొడవులను, ఇతర వివరాలను తీసుకుంటారు. దీనికోసం వారు టేపు, కాలివర్స్ వంటి వాటిని ఉపయోగిస్తారు. బొమ్మలో సహజత్వాన్ని తీసుకొచ్చేందుకు ఆ వ్యక్తి మనస్తత్వాన్ని, స్వభావాన్ని నిశితంగా పరిశీలిస్తారు. వీలైతే ఆ వ్యక్తి దుస్తులను సేకరిస్తారు. వీటన్నిటి తర్వాతే విగ్రహ రూపకల్పన మొదలుపెడతారు. చివరకు అమెరికా అధ్యక్షులు రీగన్, హారీట్రమన్ వంటి వారు కూడా తమ టైలను మ్యూజియంకు అందించి తమ విగ్రహాలు సహజంగా కనిపించేందుకు తోడ్పడ్డారు.

విభిన్న విభాగాలు

కన్సర్వేటర్, సూపర్‌స్టార్స్, గ్రాండ్ హాల్ వంటి విభిన్న పేర్లు గల విభాగాలున్నాయి. కన్సర్వేటర్ విభాగంలో విభిన్న రంగాలకు చెందిన ప్రముఖుల విగ్రహాలు ఉంటాయి. రాజకీయ వేత్తలు, నాయకులు, రచయితలు, క్రీడాకారులు, కళాకారులు... ఉన్నారు. తమ తమ రంగాల్లో ఎంతటి నైపుణ్యం గలవారైనా మ్యూజియం కళాకారుల చేతుల్లో రూపుదిద్దుకుని మైనపు మూర్తుల అవతారమెత్తారు. సూపర్‌స్టార్స్ విభాగంలో ప్రసిద్ధి చెందిన తారలు, గాయకులు, నాట్యకారులు, కిక్కిరిసి కనిపిస్తారు. ఈ విభాగం రంగురంగుల లైట్లతో మెరిసిపోతూ ఉంటుంది. దీనిలోకి అడుగుపెట్టగానే అద్భుతమైన సంగీతం చెవిని తాకుతుంది.

ప్రముఖ గాయని డాలీ పార్టన్ విగ్రహం చూస్తుంటే ఆమె నిజంగా మైకు పట్టుకుని ప్రేక్షకులను అలరిస్తున్నట్టు అనిపిస్తుంది. రంగురంగుల లైట్ల ఇంద్రజాలంలో "ఐ విల్ ఆల్‌వేస్ లవ్ యు" అనే మధురమైన కంఠం వినిపిస్తుంటే అది నిజమైన మనిషిగానే తోస్తుంది. ఇంకా ఈ విభాగంలో మైఖేల్ జాక్సన్, ప్రసిద్ధి చెందిన నటి గ్రేస్ జోన్స్ ఉన్నారు. ఇలా ఎన్ని పేర్లని చెప్పగలం? నృత్యగాన కళా రంగాల్లోనూ ప్రసిద్ధులైనవారందరూ ఇక్కడ మైనపు బొమ్మలుగా నిలిచి చూపరులను ఆశ్చర్యచకితుల్నిచేస్తారు.

గ్రాండ్ హాల్

పేరుకు తగ్గట్టుగా ఈ విభాగం ఉంటుంది. ఇందులో రాణులు, రాజులు, దేశాధినేతలు, కళాసాంస్కృతిక రంగాల్లో ప్రసిద్ధి చెందిన వారందరూ ఉంటారు. విక్టోరియా మహారాణి, ఎలిజబెత్ రాణి, ప్రస్తుతం బ్రిటన్ రాజవంశంలోని ప్రముఖులంతా ఇక్కడ దర్శనమిస్తారు. నెపోలియన్ లాంటి నియంతలు, యోధులు, బీథోవిన్ లాంటి సంగీతస్రష్టలు కూడా ఇక్కడ కనిపిస్తారు.

హారర్స్ విభాగం

అందమైన బొమ్మలు, దృశ్యాలే కాకుండా అత్యంత భయానకమైన దృశ్యాలనూ మైనంతో రూపొందించారు. ఫ్రెంచి విప్లవకాలంలో గిలెటన్‌కు తలలర్పించిన పదహారో లూయీ, మేరీ ఆంటొనిట్‌ల ప్రతిమలు ఉన్నాయి. గిలెటన్‌కు తలలప్పగించిన రాజు, రాణులు కూర్చున్న దృశ్యం తిలకించినప్పుడు ఎవరికైనా ఒళ్లు జలదరించకమానదు. మేడమ్ టుస్సాడ్ అప్పట్లో వారు ఉపయోగించిన గిలెటన్, డెత్ మాస్క్‌లను అతి కష్టంమీద సంపాదించింది. దీనివల్ల ఈ దృశ్యాలకు సహజత్వం వచ్చి చూపరులను ఆ కాలంలోకి తీసుకెళ్తుంది. ఇంకా ఈ విభాగంలో మనుషుల ప్రాణాలు తీయడానికి ఉపయోగించిన ఉరితాడు, ఎలక్ట్రిక్ కుర్చీ, గారొట్టి వంటివన్నీ అక్కడ కనిపిస్తాయి. ఎలక్ట్రిక్ చెయిర్‌లో కూర్చొని మృత్యువు కోసం ఎదురుచూస్తున్న హంతకుడు బ్రూనోహాప్‌మాన్, ఉరితాడులో మెడ బిగుసుకుని ఆఖరినిమిషం కోసం ఎదురుచూస్తున్న జాక్ వంటి నేరస్థుల ప్రతిరూపాన్ని ఈ విభాగంలో దర్శిస్తున్నప్పుడు ఎటువంటి వారికైనా వణుకు రాకమానదు. ఇంత భయానకంగా ఉన్నా వాటిని చూడకుండా మాత్రం ఉండరు.

ఇంకా ఈ మ్యూజియంలో లెజెండ్స్, కేఫ్ మొదలైన అనేక విభాగాలున్నాయి. ఈ మ్యూజియం కోసమే లండన్ వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదేమో!

★

ఎవరు అసలు? ఎవరు నకిలీ?

మేడమ్ టు

పిక



విప్లవ కేతనం విజ్ఞాన సాగరం

'పుస్తకాలు నా మనస్సుకు, హృదయానికి రెక్కలిచ్చాయి. నేను బురద నుండి బయటపడటానికి ఎంతో తోడ్పడ్డాయి. పుస్తకాలు చదవకపోతే నా చుట్టూ ఉన్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి ఉండేవాణ్ణి. విశాలమైన ప్రపంచ దృశ్యాలను పుస్తకాలు నా ముందు పెట్టాయి' ప్రపంచ ప్రఖ్యాత సోవియట్ రచయిత మాక్సింగోర్కి చెప్పిన మాటలివి. గోర్కి మాటల్లో వాస్తవాలు నిర్ధారించుకోవాలంటే ఒక్కసారి సుందరయ్య విజ్ఞానకేంద్రానికి(ఎస్.వి.కె) వెళ్లాల్సిందే! అక్కడి పుస్తకాలను ఒక్కసారి చూస్తే చాలు సుషుప్త మస్తిష్కాల్లో కొత్త ఆలోచనలు ప్రారంభమవుతాయి. ఇక వాటిని చదవడం అక్షరసాగర మథనమే! వందలు, వేలు కాదు ... ఒకొక్కటి, ఒక్కో విజ్ఞాన కోశమని చెప్పదగ్గ రెండున్నర లక్షలకు పైగా పుస్తకాలు అక్కడ దర్శనమిస్తాయి. పురాతన భారతీయతత్వ పరిశోధనల నుండి అత్యంత ఆధునికమైన మార్క్సిస్టు గ్రంథాలదాకా ఎన్నో కనబడతాయి. ఒక్క రామాయణంపైనే 25 రకాల పుస్తకాలు ఇక్కడ ఉన్నాయంటే విజ్ఞానకేంద్రం విశిష్టత ఏమిటో ఇట్టే అర్థమవుతుంది కదూ! అందుకే ఎంతోమంది పరిశోధకులకు, రీసెర్చి స్కాలర్లకు, ప్రొఫెసర్లకు, సామాజికశాస్త్రాల అధ్యయనకారులకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ... అరుదైన అమూల్యమైన వనరుగా వెలుగొందుతోంది. అంతేకాదు! రాష్ట్ర రాజధానిలో ప్రధాన కళా సాంస్కృతిక కేంద్రంగా భాసిల్లుతోంది. అధ్యయనానికి విజ్ఞాన కేంద్రం, పోరాటాలకు - ఉద్యమాలకు సుందరయ్య పార్కు కేంద్రంగా వున్నాయి. కామ్రేడ్ పి.ఎస్. స్మృత్యర్థం నిర్మించిన సుందరయ్య విజ్ఞాన కేంద్రం గురించి రేఖామాత్రంగా...

- వి. రాజగోపాల్

సుందరయ్య విజ్ఞానకేంద్రం కేవలం లైబ్రరీకే పరిమితం కాలేదు. వివిధ సామాజిక అంశాలపై అధ్యయనం, వాటికి సంబంధించి పత్రాల ప్రచురణ, సెమినార్లు, సింపోజియాలతో పూర్తిస్థాయి పరిశోధనా కేంద్రంగా మారింది. ఇటీవలే క్షేత్రస్థాయి పరిశీలనను చేపట్టింది. ఘనమైన గత చరిత్రకు తార్కాణాలుగా ఇంకా అక్కడక్కడ నిలిచిన అత్యంత విలువైన పుస్తకాలు, డాక్యుమెంట్ల పరిరక్షణ తన బాధ్యతగా తీసుకుంది. దీనికి తగ్గట్టుగానే హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రం గచ్చిబౌలినుండి కొత్త కాంతులు వెదజల్లడానికి సిద్ధమౌతోంది. గచ్చిబౌలిలో ప్రతిష్టాత్మక సుందరయ్య విజ్ఞానకేంద్ర నిర్మాణ పనులు త్వరితంగా జరుగుతున్నాయి. కొద్ది నెలల్లో పూర్తి కానున్న గచ్చిబౌలి కేంద్ర నిర్మాణంతో అన్ని వసతులతోఉన్న రీడింగ్‌రూంతో పాటు పరిశోధకులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులోకి



రానున్నాయి. 50 నుండి 60 మంది ఒకేసారి ల్యాప్‌టాప్‌లతో పనిచేసుకోవడానికి, ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారంటే ఇక్కడి సౌకర్యాలను ఊహించుకోవచ్చు. గ్రంథాలయంతో పాటు సాంస్కృతిక పరిశోధనా కేంద్రంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. డిజిటల్ పుస్తకాల డాటాబేస్‌తో పాటు, రిఫరెన్స్ లైబ్రరీని అందుబాటులో ఉంచనున్నారు. 250 సీట్లతో కాన్ఫరెన్స్ హాలును, పెయింటింగ్ ఎగ్జిబిషన్ గ్యాలరీని ఏర్పాటు చేస్తున్నారు. శోధన-కొరటాల మెమోరియల్ పరిశోధనా కేంద్రం, నిమ్మగడ్డ ఎస్‌వికే డిజిటలైజేషన్ సెంటర్, పుస్తక పునరుద్ధరణ కేంద్రాలు నూతన భవనంలో ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని భావితరాలకు అందించడమే లక్ష్యంగా సుందరయ్య విజ్ఞాన కేంద్ర నూతన భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. దీనిలో భాగంగా నిర్మాణమవుతున్న కొరటాల మెమోరియల్ పరిశోధన కేంద్రం - శోధనను భారత సామాజిక అంశాల పరిశోధనకు అంకితం చేయనున్నారు. సంస్కృతి, లౌకిక విలువలు, గ్రామీణ, వయోజన విద్య, ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలు, నీటి నిర్వహణ వ్యూహాలు, ప్రపంచీకరణ - మహిళా విద్య, ప్రభావాలు తదితర అంశాలపై ప్రత్యేక అధ్యయనాలను

'శోధన' ద్వారా ప్రోత్సహించనున్నారు.

ఆవిర్భావం ఇలా ...!

శ్రామిక జన ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో 1985లో విజ్ఞానకేంద్రం ట్రస్ట్ ఏర్పాటైంది. సుందరయ్య స్ఫూర్తితో అందే విరాళాలే ట్రస్టుకు ఆలంబన. భారతీయ నాగరికత సాంస్కృతిక వారసత్వ సంపద పరిరక్షణకు నడుంబిగించిన ట్రస్ట్ పరిశోధన గ్రంథాలయం ఏర్పాటుపై దృష్టి సారించింది. పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితకాలంలో సేకరించిన వేలాది పుస్తకాలు, డాక్యుమెంట్లు, ఆయన రచనలే తొలి పెట్టుబడి. లక్షపేజీలకు పైగా సుందరయ్య ప్రైవేటు పేపర్లు విజ్ఞాన కేంద్రంలో ఉన్నాయి. ఆరుద్ర గ్రంథాలయం చేరిక మంచి ఆకర్షణ. ఆ తర్వాత ప్రముఖులెందరో తమ పుస్తకాల కలెక్షన్లను విజ్ఞానకేంద్రానికి అప్పగించారు. ఇలా అరుదైన, అత్యంత విలువైన పుస్తకాలెన్నో ఇక్కడికి చేరాయి. సుందరయ్య విజ్ఞానకేంద్రానికి చేరిన మరో అరుదైన కలెక్షన్ సంజీవదేవ్ పెయింటింగ్స్. 3 వేలకుపైగా ఉన్న ఈ అరుదైన పెయింటింగ్స్‌ను డిజిటలైజ్ చేసే ప్రక్రియను విజ్ఞానకేంద్రం చేపట్టింది. ఇక రీసెర్చి స్కాలర్లకు అవసరమైన పుస్తకాలను, పేపర్లను ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు విజ్ఞానకేంద్రం కొనుగోలు చేస్తోంది. వివిధ రంగాల్లో విజ్ఞానకేంద్రం చేస్తున్న కృషికి గుర్తింపుగా 2005లో రాష్ట్ర ప్రభుత్వం గచ్చిబౌలిలో స్థలాన్ని కేటాయించింది. గచ్చిబౌలిలో నిర్మాణమవుతున్న నూతన భవనానికి విజ్ఞానకేంద్రం తరలినప్పటికీ బాగ్‌లింగంపల్లిలో ప్రస్తుతం ఉన్న రీడింగ్‌రూంతో పాటు వివిధ విభాగాలు అక్కడే కొనసాగనున్నాయి. అంటే నగరంలోని రెండు ప్రాంతాల నుండి విజ్ఞానకేంద్ర వెలుగులు ప్రసరించనున్నాయి. ప్రస్తుతం బాగ్‌లింగంపల్లిలోని రీడింగ్‌రూంకు ప్రతిరోజు 300 నుండి 400 మంది వస్తున్నట్లు అంచనా!

ఎన్ని పుస్తకాలో ...!

భారతీయ ఇతిహాసాలు, పురాణాలతో పాటు సామాజిక, సాంస్కృతిక, సాహిత్య ఆర్థిక, రాజకీయ రంగాలకు చెందిన వేలాది పుస్తకాలు వివిధ భాషల్లో విజ్ఞానకేంద్రంలో కనిపిస్తాయి. ప్రపంచప్రఖ్యాతి చెందిన ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో చోటుచేసుకున్న ప్రజా ఉద్యమాలు,



గచ్చిబౌలిలో ఎస్‌వికె

పోరాటాల చరిత్ర కూడా ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఆ సంఘటనలకు సంబంధించిన అరుదైన పుస్తకాలు, జర్నల్స్, పాంప్లెట్లు, మాన్యుస్క్రిప్ట్స్, వార్తా పత్రికల రిపోర్టులు కూడా కనపడతాయి. 12వ శతాబ్దం నుండి చోటుచేసుకున్న ప్రతి చారిత్రాత్మక సంఘటనకు సంబంధించిన సమాచారం, వాటిపై వచ్చిన విశ్లేషణలను విజ్ఞానకేంద్రం సేకరించింది. ఉర్దూ పుస్తకాల సేకరణలో సుందరయ్య విజ్ఞానకేంద్రానికి ఓ విశిష్టత ఉంది. దక్షిణభారతదేశంలోనే ఇంత విస్తృతస్థాయిలో ఉర్దూ సాహిత్యం ఉన్న రీసెర్చి కేంద్రం మరొకటి కనపడదు. ఔరంగజేబు కాలం నాటి రచనలు కూడా ఇక్కడ ప్రత్యక్షమవుతాయి. 60వేలకు పైగా ఉర్దూ భాషలో ప్రసిద్ధిచెందిన పుస్తకాలు ఇక్కడ ఉన్నాయి. ఇవి గాక జర్నల్స్, పీరియాడికల్స్, 17వ శతాబ్దంనాటి మాన్యుస్క్రిప్ట్స్‌ను కూడా విజ్ఞానకేంద్రం సేకరించింది. ఇక ఆంగ్లభాషలో పుస్తకాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచవ్యాప్త వామపక్ష ఉద్యమం, మార్క్సిస్టు రచనలు, కార్మిక పోరాట చరిత్రలు సరేసరి! ఇన్ని ప్రత్యేకతలు ఉన్నాయి కాబట్టే దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు సుందరయ్య విజ్ఞానకేంద్రానికి తరలివస్తుంటారు.

వరదలు ముంచెత్తినా ...!

'నిప్పులు చిమ్ముకుంటూ నింగికి నేనెగిరిపోతే నిబిడాశ్చర్యంతో వీరు ... నెత్తురు కక్కుకుంటూ నేలకు నే రాలిపోతే నిర్దాక్షిణ్యంగా వీరే' మహాకవి శ్రీశ్రీ కవిత గుర్తుంది కదూ! సుందరయ్య విజ్ఞానకేంద్రంది దీనికి పూర్తిగా భిన్నమైన స్థితి. 1985లో ట్రస్ట్ ఏర్పడినప్పటినుండి లక్షలాదిమంది అభిమానులు చేదోడయ్యారు.





లైబ్రరీ

పీకల్లోతు వరదలో చిక్కుకున్నప్పుడూ వారందరూ ఒక్కటిగా కదిలారు. నిజానికి అది సుందరయ్య విజ్ఞానకేంద్రానికే కాదు హైదరాబాద్ నగరానికే కాళరాత్రి. 2000 సంవత్సరం ఆగస్టునెల 24వ తేది విరుచుకుపడిన వరదలతో రాష్ట్ర రాజధాని నగరం గడగడలాడిన సంగతి గుర్తుండే వుంటుంది. ఆ ఉపద్రవంలోనే విజ్ఞానకేంద్రంలోని అత్యంత కీలకమైన లైబ్రరీ నీట మునిగింది. ఒక్కసారిగా విరుచుకుపడిన వరద నీరు నిమిషాల వ్యవధిలోనే లైబ్రరీని ముంచెత్తింది. కన్ను మూసి తెరిచేంతలో అత్యంత విలువైన పుస్తక సంపద నీట చిక్కింది. షెల్ఫులు పగిలి నీటిపైన పుస్తకాలు తేలాయి. తెల్లగా వెలుతురు వచ్చే సమయానికి ఎక్కడ చూసినా నీటిలో తేలుతున్న పుస్తకాలే! విజ్ఞానకేంద్రంలో భాగంగా అమెరికన్ విశ్వవిద్యాలయాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉర్దూ పరిశోధన కేంద్ర విభాగానిదీ ఇదే స్థితి. ఏళ్ల తరబడి అత్యంత కష్టంతో సేకరించిన అన్ని వేల పుస్తకాలు ఒక్కసారిగా నీటనాని, కళ్లముందే కొట్టుకు పోతుంటే ... ఆ విషాద పరిస్థితి ఒక్కసారి ఊహించండి! కొద్దిసేపట్లోనే ఈ విషయం హైదరాబాద్ నగరమంతా వ్యాపించింది. వరద తమకు వ్యక్తిగతంగా తెచ్చిపెట్టిన కష్టాన్ని సైతం విస్మరించి పెద్దసంఖ్యలో ప్రజలు, విశ్వవిద్యాలయ సిబ్బంది విజ్ఞానకేంద్రం వద్దకు చేరారు. నీట తేలుతున్న పుస్తకాలను, కాగితాలను కూడా వదలకుండా భద్రంగా పక్కకు తీసుకువచ్చారు. అతికష్టంమీద బయటికి చేర్చిన పుస్తకాలను చూస్తే మరింత బాధాకరమైన స్థితి. ఒక్క అక్షరం కూడా చదవడానికి వీలులేని స్థితిలో ఆ పుస్తకాలు మిగిలాయి. విజ్ఞానకేంద్ర లైబ్రరీ నీట మునిగిందన్న సమాచారంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు ప్రతిష్టాత్మక సంస్థలూ స్పందించాయి. అమెరికాలోని నార్త్ ఈస్ట్ డాక్యుమెంట్ కన్సర్వేషన్ సెంటర్, హార్వర్డ్, కొలంబియా, చికాగో యూనివర్శిటీలోని లైబ్రరీలు, రీసెర్చి గ్రంథాలయాల అసోసియేషన్, అమెరికన్ ఓవర్సీస్ రీసెర్చి కేంద్రాల కౌన్సిల్‌తో పాటు భారతదేశంలోని ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలూ కదిలాయి. అనేక రకాలుగా సహకారం అందించాయి. సుందరయ్య విజ్ఞానకేంద్రం ట్రస్టు

ఈ పరిస్థితిని సీరియస్‌గా తీసుకుంది. ఎటువంటి పరిస్థితుల్లోనూ పాడైపోయిన పుస్తకాలను పునరుద్ధరించి, జాతికి అందించాలన్న ప్రతినబూనింది. అంతే, అక్షరమహాయజ్ఞం ప్రారంభమైంది. ఆరు నెలల పాటు ఈ యజ్ఞం కొనసాగింది. కోటిన్నర రూపాయల ఖర్చుతో కెనడా నుండి తెప్పించిన థర్మల్ వాక్యూమ్ ఫ్రీజ్ డ్రయ్యర్‌తో పుస్తక పునరుద్ధరణ కార్యక్రమం సాగింది. అత్యధిక భాగం పుస్తకాలను కాపాడగలిగారు. భారతదేశంలో ఈ ప్రక్రియను ఉపయోగించడం అదే మొదటిసారి. పుస్తకాలను శాశ్వతంగా పరిరక్షించుకోవాలన్న తపనతో మైక్రోప్రాసెసింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియలకు శ్రీకారం చుట్టారు. వీటిలో సుందరయ్య విజ్ఞానకేంద్ర సిబ్బంది మంచి అనుభవం గడించింది. ఎంతగా అంటే బయటసంస్థలకూ సేవలందించేంతగా! దక్షిణ భారతదేశంలో మరే గ్రంథాలయంలోనూ ఇంత ఆధునిక పరిజ్ఞానం ఇప్పటికీ లేదు. ఇటీవల కర్నూలు జిల్లాలో సంభవించిన భారీ వరదల్లో నష్టపోయిన డాక్యుమెంట్లను పునరుద్ధరించడం కోసం అక్కడి ఉన్నతాధికారులు సుందరయ్య విజ్ఞానకేంద్రాన్ని సంప్రదించారంటే ఈ ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో ఇక్కడి సిబ్బంది ఎంత నిష్ణాతులైనారో తెలుస్తోంది కదూ! సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని ప్రతి పుస్తకాన్ని మైక్రో ప్రాసెస్ లేదా డిజిటలైజేషన్ చేయడంపై ట్రస్టు ప్రస్తుతం దృష్టి కేంద్రకరించింది. అత్యంత పురాతన పుస్తకాలను సైతం డిజిటల్ లైబ్రరీలో అందరికీ అందుబాటులోకి తేవడంతో పాటు, శాశ్వత పరిరక్షణకు వీలవుతుందన్న ఆలోచనే దీనికి ప్రేరణ. దాదాపుగా ఏడాదిన్నర క్రితం మతోన్మాద ముష్కరులు విజ్ఞానకేంద్రంపై దాడి చేయడం ఇటువంటి వికృత సంఘటనే! ఆ సమయంలోనూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది గొంతులు ఆ దాడిని ఖండించాయి. విజ్ఞానకేంద్రానికి సంఘీభావంగా

కళానిలయం

నిలిచాయి.

స్థానికాంశాలతో వాస్తవ చరిత్ర ...!

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రంథాలయాల్లో ఉన్న సమాచారాన్ని ఒకచోటకు చేర్చడం ద్వారా వాస్తవ చరిత్రను వెలికి తీయడంపై సుందరయ్య విజ్ఞానకేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. భారతస్వాతంత్ర్య సంగ్రామంలో ఎక్కడికక్కడ జరిగిన పోరాటాలు కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అప్పట్లో స్థానిక పత్రికలు, రచయితలు ఈ సంఘటనలను అక్షరబద్ధం చేసినా ఆ ప్రాంతాలకే ఈ చరిత్ర పరిమితమైంది. ఇలా మారుమూల గ్రామాల్లో ఉన్న అత్యంత విలువైన ఆ చరిత్రను జాతికంకితం చేయడానికి విజ్ఞానకేంద్రం కృషిచేస్తోంది. దీంతోపాటు స్థానిక సీమల సాంస్కృతిక వైభవాన్ని రికార్డు చేయడంపై కూడా దృష్టి కేంద్రీకరించింది. ఇప్పటికే వేటపాలెం, గౌతమి గ్రంథాలయం తదితర సంస్థల నుండి ఈ దిశలో సమాచారాన్ని సేకరించింది. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉన్న గ్రంథాలయాల నుండి స్థానిక చరిత్రను సేకరించే కృషి ప్రస్తుతం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సేకరించే ఈ సమాచారాన్ని డిజిటలైజేషన్ చేసేందుకు నిమ్మగడ్డ డిజిటైజేషన్ కేంద్రాన్ని విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేశారు.

సామాజికాంశాలపై అధ్యయనం

ముందే పేర్కొన్నట్లు ప్రతిష్టాత్మకమైన లైబ్రరీని నిర్వహించడానికే సుందరయ్య విజ్ఞానకేంద్రం పరిమితం కాలేదు. వివిధ సామాజికాంశాలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తోంది. సెమినార్లు, సింపోజియాలు నిర్వహిస్తోంది. వీటికి దేశంలోనే ప్రసిద్ధి చెందిన మేధావులను, సామాజిక శాస్త్రవేత్తలను, అధ్యయనకారులను ఆహ్వానిస్తోంది. వాటిని



పిఎస్ వాడిన సైకిల్

పత్రాలుగా ప్రచురిస్తుంది. ప్రతి ఏడాదీ సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్మారకోపాన్యాస కార్యక్రమాన్ని విజ్ఞానకేంద్రం నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ కొంతకాలంగా విభజన ఉద్యమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని వెలుగులోకి తీసుకురావటాన్ని తన బాధ్యతగా కేంద్రం భావించింది. అనుకున్నదే తడువుగా వాలంటీర్లను సమీకరించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అధ్యయన ప్రక్రియను ప్రారంభించింది. ప్రతి జిల్లాలోనూ నాలుగు గ్రామాల చొప్పున 88 గ్రామాల్లో ఈ సర్వే ఆరు నెలల పాటు సాగింది. సర్వే వివరాలను ఒక దగ్గర చేర్చి పూర్తిస్థాయి నివేదికను రూపొందించే పని ప్రస్తుతం చురుకుగా సాగుతోంది. గచ్చిబౌలి విజ్ఞాన కేంద్రంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న కొరటాల మెమోరియల్ రీసెర్చి సెంటర్ శోధన విభాగంలో భవిష్యత్తులో క్షేత్రస్థాయిలో ఈ తరహా అధ్యయనాలు మరింత విస్తృతంగా జరగనున్నాయి.

ప్రత్యేక ఆకర్షణ మ్యూజియం

సుందరయ్య జీవితం, ఆయన జీవనశైలి అంటే ప్రతి ఒక్కరికీ ఆసక్తే. సుందరయ్య జీవిత కాలంలో వినియోగించిన వివిధ వస్తువులను ఉంచిన మ్యూజియం విజ్ఞానకేంద్రంలో ఉత్తేజకరమైన ప్రత్యేక ఆకర్షణ. అసెంబ్లీతో పాటు పార్లమెంటుకు వెళ్లడానికి సుందరయ్య వినియోగించిన సైకిల్‌తో పాటు ఆయన వాడిన వివిధ వస్తువులను ఇక్కడ ఉంచారు. ఆయన మంచం, దుస్తులు, మ్యాపులు, భూతద్దం, ట్రంకుపెట్టె, స్టడీ టేబుల్, కుర్చీలను విజ్ఞానకేంద్రంలో ప్రజల సందర్శనకు అందుబాటులో ఉంచారు. సుందరయ్య గడిపిన నిరాడంబర జీవితానికి ఇవి నిలువెత్తు నిదర్శనాలుగా నిలుస్తాయి. ఆయన తన సొంత గదిలో గౌరవంగా ఏర్పాటుచేసుకున్న నాటి నేతల, సహచరుల ఫొటోలూ ఇక్కడ చూడవచ్చు. వీటన్నిటితోపాటు వీర తెలంగాణా అమరవీరుల చిత్రాలూ వున్నాయి.

ఫొటోలు : **నరహరి**

★





పిఎస్ మ్యూజియం

వంకాయ పెరుగు పచ్చడి

కావలసిన పదార్థాలు

తెల్ల వంకాయలు - పావుకేజీ, కొబ్బరి కోరు - 1 కప్పు

ఎండుమిర్చి - 3, కరివేపాకు - అరకట్ట

ఉప్పు - తగినంత, పెరుగు - 150 గ్రా

పచ్చిమిర్చి - 6, తాలింపు గింజలు - 1 స్పూన్

పసుపు - చిటికెడు, నూనె - ఒక టేబుల్ స్పూన్

తయారుచేసే పద్ధతి

ముందుగా వంకాయలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. బాణలిలో నూనె వేసి వంకాయ ముక్కలను వేయించి (మెత్తగా అయ్యేలా మూత పెట్టి కొద్దిగా ఉప్పు జల్లి వేయించాలి) పక్కన పెట్టుకోవాలి. పెరుగులో ఉప్పు, పసుపు, కొబ్బరికోరు, వంకాయ ముక్కలు వేసి బాగా కలియబెట్టి ఐదు నిమిషాలు నాననివ్వాలి. బాణలిలో నూనె వేసి కాగాక తాలింపు వేసి వేయించుకోవాలి. చివర్లో పచ్చిమిర్చి ముక్కలు కూడా వేయించి పెరుగు పచ్చడిలో పోపు పెట్టాలి. పది నిమిషాల తర్వాత వడ్డిస్తే రుచిగా వుంటుంది.



మామిడి పెసర పచ్చడి

కావలసిన పదార్థాలు

మామిడికాయలు - 2, ఉప్పు, పసుపు - సరిపడినంత,

నూనె - 7 స్పూన్లు, ఇంగువ - కొద్దిగా,

పెసరపప్పు - అరకిలో, మెంతులు - కొన్ని,

ఎండుమిర్చి - 9

తయారుచేసే పద్ధతి

మామిడికాయలు చెక్కుతీసి ముక్కలుగా తరగాలి. వాటికి నానబెట్టి ఉంచుకున్న పెసరపప్పు, ఉప్పు, పసుపు కలిపి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. బాణలిలో నూనె వేసి ఆవాలు, మెంతులు, ఎండుమిర్చి, ఇంగువ వేసి వేయించాలి. అందులో పచ్చడిని కలపాలి. ఈ పచ్చడి కారంగా ఉండాలనుకుంటే ఎండుకారం కొద్దిగా కలపొచ్చు.



పాలు వంకాయ పచ్చడి

కావలసిన పదార్థాలు

వంకాయలు - అరకేజీ, మినపప్పు - 8 స్పూన్లు

జీలకర్ర, అల్లం - కొద్దిగా, ఉప్పు, పసుపు - సరిపడినంత

పాలు - 4 కప్పులు, ఎండుమిర్చి - 100గ్రా

నూనె - 4 స్పూన్లు

తయారుచేసే పద్ధతి

వంకాయల మీద నూనె రాసి కాల్చాలి. అవి వుడికిన తర్వాత ఆరనిచ్చి తొక్క తీసేయాలి. పాలు మరగబెట్టి చల్లార్చుకోవాలి. వాటిలో వంకాయల గుజ్జు కలపాలి. కళాయిలో కొద్దిగా నూనె పోసి జీలకర్ర, మినపప్పు, అల్లం, మిర్చి వేయించాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. ఈ ముద్దని వంకాయ, పాలు కలిపిన గుజ్జుతో కలిపాలి. దానిలో కొద్దిగా ఉప్పు, పసుపు వేసి కలిపితే చిక్కగా తయారవుతుంది. ఇదే పాలు వంకాయ పచ్చడి.



తీపి మామిడి పచ్చడి

కావలసిప పదార్థాలు

మామిడి కాయలు - 4, నూనె - 1 కప్పు,

బెల్లం - తగినంత

జీలకర్ర - కొద్దిగా,

ఉప్పు, పసుపు - తగినంత

బియ్యంపిండి - గుప్పెడు, ఎండుమిర్చి - 2

కారం - సరిపడా, ఆవాలు - 2 స్పూన్లు

తయారుచేసే పద్ధతి

మామిడికాయ చెక్కు తీసి ముక్కలు చేసుకోవాలి. వాటిని ఉడకబెట్టి గుజ్జులా తయారుచేసుకోవాలి. ఉడకబెట్టేటప్పుడు కొంచెం నీరు పోయడం వల్ల గుజ్జుగా తయారవుతుంది. ఈ గుజ్జుని మెత్తగా చేసుకుని తర్వాత ఉప్పు కలపాలి. బెల్లం కలిపి ఈ గుజ్జుని మళ్లీ వుడికించాలి. మరీ పలుచగా ఉన్నట్లయితే కొంచెం బియ్యంపిండిని కలిపి పేస్టులా తయారుచేసుకోవాలి. బాణలిలో నూనె కొద్దిగా ఎక్కువ వేసి ఎండుమిర్చితో పోపు పెట్టాలి. దీనిలో మామిడి గుజ్జు వేసి బాగా కలపాలి. తీపి మామిడికాయ పచ్చడి తయార్!

ఆరాధ్య చిత్రం

కె. శ్రీనివాస శాస్త్రి

"ఎప్పుడొచ్చావ్, సుధీర్? నేనిక్కడ ఉన్నట్టు నీకెలా తెలిసింది?" అడిగాడు ఆనంద్.

"వైజాగ్‌లో మీ ఇంటికి వెళ్లాను. నువ్వు విజయవాడ వచ్చావని చెప్పి నీ పేరెంట్స్ నీ ఎడ్రస్ ఇచ్చారు. నేను, నా పేరెంట్స్ ఈ ఉదయం సత్యన్నారాయణపురంలో మా పెదనాన్న గారింటికి వచ్చాం. గవర్నర్‌పేటలో ఈ సాయంకాలం నేను ఒక అమ్మాయిని చూడాలి"

"అంటే, పెళ్లిచూపులన్నమాట" అన్నాడు ఆనంద్ నవ్వుతూ.

సుధీర్ కూడా నవ్వుతూ, "ఉన్నమాటే. ఇక్కడ నువ్వు ఉద్యోగంలో చేరడానికి వచ్చావని మీ పేరెంట్స్ చెప్పారు. ఆ వివరాలు చెప్పు" అన్నాడు.

"నాకిక్కడ ఆంధ్రబ్యాంకులో ఎకౌంటెంటుగా డైరెక్ట్ రిక్రూట్‌మెంటులో ఎపాయింట్‌మెంట్ వచ్చి ఒక నెలైంది. ప్రస్తుతం వైజాగ్‌లో నా తమ్ముడి చదువు గురించి నా పేరెంట్స్ అక్కడే ఉంటున్నారు"

"అన్నట్టు, నీ చిత్ర లేఖనం హాబీని కంటిన్యూ చేస్తున్నావా? మనం వాల్టేర్‌లో యూనివర్శిటీ కాలేజీలో కల్సిచదువుతున్న రోజుల్లో ఒకసారి అయిదు నిమిషాల్లో నా రూపాన్ని ఫొటో తీసినంత బాగా గీశావ్. దాన్ని ఇప్పటికీ భద్రంగా దాచుకున్నాను" అన్నాడు సుధీర్.

"నా చిత్రకళను నువ్వు గుర్తుంచుకున్నందుకు థ్యాంక్స్. ఒక లలిత కళలో కొంతసాధించిన ఏ కళాకారుడు దాన్ని తన జీవితంలో ఎన్నడూ వదిలిపెట్టలేడు. లలిత కళల్లో ఉండే ఆకర్షణ అటువంటిది. అదే వాటి ప్రత్యేకత"

"యు ఆర్ రైట్. ఈ మధ్య చిత్రాలేమైనా గీశావా?"

"ఒకవారం కిందట ఆంధ్ర చిత్రకళాసమితివారు ఇక్కడ నిర్వహించిన పోటీలో నేను గీసిన 'సూర్యోదయం' చిత్రానికి ఒక వెండి కప్పు ఫస్ట్‌ప్రైజ్‌గా వచ్చింది. ఆ షెల్ఫ్‌లో ఉన్న కప్పు అదే"

"కంగ్రాచ్యులేషన్స్. ఇంకా విశేషాలున్నాయా?"

"నేను గీసిన ఒక ముఖ్యమైన చిత్రం ఉంది. నువ్వు నా ప్రాణ స్నేహితుడివి కనుక నీకు మాత్రం చూపెడ్తాను" అని ఆనంద్ అతణ్ణి తన బెడ్‌రూంలోకి తీసుకువెళ్లాడు. అక్కడ ఆనంద్ బెడ్‌కు ఎదురుగా గోడకు అమర్చిన ఒక అందాల యువతి చిత్రం ఉంది. దానిని చూడగానే సుధీర్ కళ్లు చెదిరినట్లయింది. ఆశ్చర్యంగా ఆసక్తిగా "ఈమె నీ ఊహాసుందరా? నిజంగా ఉన్న సుందరా?" అడిగాడు సుధీర్.

"నిజంగా ఉన్న సుందరే"

"ఆమె ఎవరు? ఎక్కడ ఉంటుంది? ఈ అతిలోకసుందరి చిత్రాన్ని నువ్వు కేవలం ఒక కళాకారుడుగా గీశావా, లేక ఆమె మీదకు నీ మనసు మళ్లిందా?"

"కిందటి వారంలో జరిగిన పోటీలో నా చిత్రానికి ఫస్టు ప్రైజ్ ఇచ్చిన వ్యక్తి కూతురు ఈ సుందరి. అప్పుడు ఆయన పక్కనే నిలబడి ఉంది"

"సరే. ఆయనెవరు?"

"గవర్నర్‌పేటలో ఒక కాలేజీకి ప్రిన్సిపాలట. ఆయన్ను చీఫ్‌గెస్టుగా ఆహ్వానించి ఆయనతో విజేతలకు బహుమతులు ఇప్పించారు. ఆయన కూతురిని చూసిన క్షణంలోనే ఆమె రూపం నా మనసులో ముద్ర వేసుకుంది"

"అంటే నీది లవ్ ఎట్ ఫస్ట్ సైట్"

"ఆ రోజు ఇంటికి వచ్చిన వెంటనే నా మనసులో భద్రపరుచుకున్న ఆమె రూపాన్ని ఈ చిత్రంగా మలిచాను. అప్పుడు నాకు వచ్చిన బహుమతికంటే ఆమె సుందరరూపం నాకెక్కువ సంతోషం, తృప్తి కలిగించింది. ఎప్పటికైనా నేను ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాను. లేదా..."

"బ్రహ్మచారిగా ఉండిపోతానంటావ్. అంతేగా?"

"అంతే. ఇది నాకు ఆరాధ్యచిత్రం. ఉదయం నిద్రలేచి కళ్లు తెరిచినప్పుడు, మళ్లీ రాత్రి నిద్రలోకి జారుకునేముందు ఆమె చిత్రాన్ని చూసి ఆనందిస్తాను"

"అంతా బాగానే ఉంది. ఆమెను వివాహం చేసుకోవడానికి ఎలా ప్రొసీడ్ అవుదామనుకుంటున్నావు?"

ఆమె ఇంటి ఎడ్రస్ కనుక్కున్నావా?"

"కనుక్కోలేదు. ఆమెను చూసిన క్షణం నుంచి ఆమె రూపంతో నా మనసంతా నిండిపోయి, నాకు ఏ ఇతర ఆలోచనా రాలేదు"

"నువ్వు ఏ ప్రయత్నమూ చెయ్యకుండా నీ ప్రేయసి చిత్రాన్ని ప్రతిరోజూ పొద్దున, రాత్రి చూస్తూ ఇలాగే ఉంటే ఇంతలో ఎవరో వచ్చి ఆమె మెడలో మూడు ముళ్లు వేసి ఎగరేసుకుపోతాడు. నువ్వు బ్రహ్మకొడుకులా బ్రహ్మచారిగానే ఉంటావు"

"అయితే నేనంతదూరం ఆలోచించలేదు. ఇప్పుడు నేనేం చెయ్యాలి?"

"వెంటనే ఆంధ్రచిత్రకళా సమితి సెక్రటరీని కలుసుకుని ఆ ప్రిన్సిపాల్ ఎడ్రస్ కనుక్కో"

"సరే నువ్వు చెప్పినట్టుగా చేస్తాను"

"బెస్టాఫ్‌లక్"

"నీ పెళ్లి చూపులవగానే ఆ వివరాలు నాకు వెంటనే చెప్పాలి"

"తప్పకుండా. బై"

"బై..."

ఆ సాయంకాలం సుధీర్ అతని తల్లిదండ్రులతో గవర్నర్‌పేటలో పెళ్లి చూపులకు వెళ్లాడు. ఫలహారాలు, కాఫీలు అయిన తరువాత అమ్మాయిని అలంకరించి తీసుకువచ్చారు. ఆమెను చూడగానే సుధీర్ తన కళ్లను తానే నమ్మలేకపోయాడు. కొంచెం సేపు ఆశ్చర్యంతో ఆమె వంక కళ్లార్పకుండా చూస్తూ నిశ్చేష్టుడయ్యాడు. ఆమె ఆనంద్ గీసిన చిత్రంలోని సుందరే! ఆమె మాత్రం

ఒకసారి అతణ్ణి చూసి సిగ్గుతో తల వంచుకుని ఉంది. అతను ఆశ్చర్యం నుంచి తేరుకుని ఆమెతో పర్సనల్‌గా మాట్లాడాలని అన్నాడు. ఆమె తండ్రి ఆమెను, సుధీర్‌ని మేడమీదకు పంపించాడు.

"నేను ఒక ముఖ్యమైన విషయం మీకు అర్జంటుగా చెప్పాలి" అన్నాడు సుధీర్ చందనతో.

"ఒకరికొకరు నచ్చడం నచ్చకపోవడం గురించి కాకుండా మరొక ముఖ్యమైన విషయం ఏమై ఉంటుందా అని ఆలోచిస్తూ "చెప్పండి" అంది చందన.

"నా ప్రాణస్నేహితుడు ఆనంద్ కిందటి వారంలో ఇక్కడ జరిగిన చిత్రలేఖనం పోటీలో తను గీసిన సూర్యోదయం చిత్రానికి ప్రథమ బహుమతిగా ఒక వెండికప్పును అందుకున్నాడు. మీకు గుర్తుందనుకుంటాను"

"అవును"

"అప్పుడు మీ నాన్నగారు చీఫ్‌గెస్టుగా ఉండి అతనికి కప్పు ఇస్తున్నప్పుడు పక్కనే నిలబడి ఉన్న మిమ్మల్ని చూశాడు. మీ అందమైన రూపానికి ముగ్ధుడై మీతో ప్రేమలో పడ్డాడు. అతను ఇంటికి వెళ్లిన వెంటనే తన మనసులో ముద్రితమైన మీ రూపాన్ని చిత్రంగా రూపొందించాడు. దాన్ని తన ఆరాధ్యచిత్రంగా చేసుకుని ఉదయం, సాయంకాలం మీ రూపాన్ని చూస్తూ మిమ్మల్నే వివాహం చేసుకోవాలని లేదా బ్రహ్మచారిగా ఉండిపోవాలని నిర్ణయించుకున్నాడు. అతను యోగ్యుడు, అందగాడు, కళాకారుడు, ఆంధ్రబ్యాంకులో ఎకౌంటెంటుగా పని చేస్తున్నాడు. మిమ్మల్ని అంతగా ఆరాధిస్తున్న అతనే మీకు భర్త కాదగినవాడు"

చందన ఆశ్చర్యంగా అతని మాటలు వింటోంది.

"మన పెళ్లిచూపుల గురించి, మీ గురించి మా అభిప్రాయం తరువాత తెలియచేస్తామని మా పేరెంట్స్‌తో చెప్పిస్తాను"

ఆమె సిగ్గును వదిలి అతనితో "నన్ను గాఢంగా ప్రేమించి నా చిత్రాన్ని ఆరాధిస్తున్న మీ స్నేహితుణ్ణి చూడాలని వుంది" అంది. సుధీర్ ఆమెకు ఆనంద్ చిరునామా, వైజాగ్‌లో అతని పేరెంట్స్ ఎడ్రసును ఇచ్చాడు. ఆ విధంగా సుధీర్, చందనల పెళ్లి చూపులు ముగిశాయి.

ఆ రాత్రి చందన తన తల్లికి ఆనంద్ గురించి సుధీర్ చెప్పిన వివరాలన్నీ చెప్పింది. ఆవిడ ఆ వివరాలన్నీ తన భర్తకు చెప్పింది.

ఆనంద్‌కు ప్లెజెంట్ సర్‌ప్రైజ్ ఇద్దామని పెళ్లిచూపులైన తరువాత రోజు సుధీర్ అతణ్ణి కలుసుకోలేదు. ఆ మర్నాడు ఉదయం చందన తల్లిదండ్రులు ఆనంద్ తల్లిదండ్రులతో పెళ్లి సంబంధం గురించి మాట్లాడటానికి వైజాగ్ వెళ్లారు. వెంటనే చందన ఆనంద్ ఇంటికి వెళ్లింది. తనను ఒకసారి చూసినంత మాత్రాన తన రూపాన్ని ఆరాధ్యచిత్రంగా చేసుకుని ప్రేమిస్తున్న ఆనంద్‌కు తను కనపడితే అతని ప్రేమను తన మీద ఎలా కురిపిస్తాడో అనే ఆలోచనతో కాలింగ్‌బెల్ మోగించింది. ఆనంద్ వచ్చి తలుపు తీశాడు. అతని ఆరాధ్యదేవత తన ఎదుట ప్రత్యక్షమైంది! ఇది నిజమా, కలా అని కొన్ని క్షణాలు సందిగ్ధానికి లోనయ్యాడు. అప్రయత్నంగానే ఆమె కళ్లు అతని రూపాన్ని గమనించాయి. అతను పొడవైన మనిషి, అందగాడు, ఎరుపు రంగులో ఉన్నాడు. విశాలమైన ఛాతీ, రింగులు తిరిగిన జుట్టు, కళ్లలో కళాకారుని కళతో ఆమె దృష్టిని ఆకట్టుకున్నాడు. కొన్ని క్షణాలు వారిద్దరి మధ్య నిశ్శబ్దం ఆవరించింది. ఆమె తేరుకుని "మే ఐ కమిన్, ప్లీజ్" అంది.

"యు ఆర్ మోస్ట్ వెల్‌కం" అన్నాడు ఆనంద్.

లోపలికి వెళ్లి అతను చూపించిన చైర్ మీద ఆమె కూర్చుంది. వెంటనే ఆనంద్ రెండు కప్పుల్లో ఫ్లాస్కులోని కాఫీని పోసి ఆమెకు ఒక కప్పు అందించి, తను ఒక కప్పు తీసుకున్నాడు. ఇద్దరూ కాఫీ తాగుతున్నారు. తన మనసులోని మాటను ఎలా చెప్పాలో తెలియక అతను మనసులో ఘర్షణకు లోనయ్యాడని ఆమె గ్రహించింది.

"మీరు చిత్రాలు చాలా బాగా గీస్తారు కదా! కిందటి వారంలో మీ సూర్యోదయం చిత్రానికి మా నాన్నగారు మీకు ఫస్టు ప్రైజ్‌గా ఒక వెండికప్పు ఇచ్చారని నాకు బాగా గుర్తు" అంది.

"అవునండీ. మీ నాన్నగారి పక్కన అప్పుడు మీరు కూడా నిలుచున్నారు"

"అయితే మీరు నన్ను గుర్తుపెట్టుకున్నారన్నమాట!"

"మిమ్మల్ని గర్తుపెట్టుకోవడమే కాదు. మీ...." అని మాట్లాడకుండా ఆగిపోయాడు.

"చెప్పండి. ఆగిపోయారేం?"

"నేను మీ చిత్రాన్ని గీశాను"

"అయితే నేను తప్పకుండా చూడాల్సిందే"

"రండి చూద్దురు గానీ" అని అతను ఆమెను తన బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లాడు. వెంటనే ఆమె కళ్లు తన చిత్రం మీద పడినాయి. అంత అందంగా ఉంటానా? అని తన మనసులో తను మురిసిపోయింది. ఆపాదమస్తకం తన అందాలన్నీ అతను మనసులో నిలుపుకుని తన రూపాన్ని చిత్రంలో తీర్చిదిద్దినందుకు ఒకవైపున అతని కళానైపుణ్యాన్ని మనసులో అభినందిస్తూ మరొకవైపు సిగ్గుతో ముడుచుకుపోయింది. తన మనసులోని ఆలోచనలను బయటపెట్టకుండా "నాకంటే మీరు గీసిన నా చిత్రం ఎక్కువ అందంగా ఉంది" అంటూ ఆమె గలగలా నవ్వింది.

అతను కూడా ఆమెతో కలిసి నవ్వి,

'మీరు భలే తమాషాగా మాట్లాడుతున్నారు" అన్నాడు.

"అయితే నా చిత్రాన్ని ఎందుకు గీశారు?"

"మిమ్మల్ని మొదటిసారి చూసినప్పుడే నా మనసంతా మీ రూపంతో నిండిపోయింది"

"అంటే మీరు సౌందర్యోపాసకులన్నమాట. ఎంతైనా కళాకారులు కదా! మీరు నన్ను ప్రేమిస్తున్నారా?" సిగ్గు విడిచి అడిగింది.

"త్రికరణ శుద్ధిగా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మరి మీరు?"

"మిమ్మల్ని ప్రేమించబట్టే ఇలా ఒంటరిగా మిమ్మల్ని కలుసుకోవడానికి వచ్చాను. మీరు నా మీద గాఢమైన ప్రేమతో నన్నారాధిస్తున్నారని మీ ఫ్రెండ్ సుధీర్ చెప్పాడు"

సుధీర్ అనే పేరు వినగానే ఆనంద్ కొన్ని క్షణాలు ఆశ్చర్యపడి "సుధీర్ మీకెలా తెలుసు?" అనడిగాడు.

"నిన్న నా పెళ్లిచూపులకు అతనే నన్ను చూడడానికి వచ్చాడు. నాతో పర్సనల్‌గా మాట్లాడినప్పుడు మీరు నన్ను గాఢంగా ప్రేమిస్తున్నారనీ, నా చిత్రాన్ని గీసి ఆరాధిస్తున్నారనీ, మీరే నాకు తగిన భర్త అనికూడా నిశ్చయంగా చెప్పాడు. మన పెళ్లి నిశ్చయించడానికి నా పేరెంట్స్ మీ అమ్మానాన్నతో మాట్లాడ్డానికి వైజాగ్ వెళ్లారు. మళ్లీ మన పెళ్లిలో కలుసుకుందాం. అంతవరకూ ఇప్పుడు మనం కలుసుకుని చేసిన సంభాషణను గుర్తుంచుకుని తృప్తిపడతాను. వెళ్లొస్తాను. బై" అంది చిరునవ్వుతో చందన.

"నేను మీ చిత్రాన్ని చూసుకుంటూ తృప్తి పడతాను" అన్నాడు ఆనంద్ ఆనందంగా. అతను కూడా బై చెప్పగానే, ఆమె వెళ్లిపోయింది.

చందన వెళ్లిన కొంచెం సేపటికి సుధీర్ వచ్చాడు. ఆనంద్ సంతోషం పట్టలేక అతణ్ణి కౌగిలించుకున్నాడు. సుధీర్ నవ్వుతూ, "నీ పెళ్లికి గ్రీన్ సిగ్నల్ పడింది కదా!" అన్నాడు.

"నువ్వు సూత్రధారిగా ఉండి చందనతో నా పెళ్లికి ప్రయత్నాలన్నీ చేయిస్తున్నావ్. నీ పెళ్లి చూపుల్లో చూసిన అందాల చందనను నువ్వు ఆశించకుండా నా కోసం త్యాగం చేశావ్. నువ్వు నిజంగా దేవుడివి" అని అన్నాడు ఆనంద్.

అతని కళ్లు చెమర్చాయి. "దేవుడు, త్యాగం అంటూ పెద్ద పెద్ద పదాలు ఉపయోగించకు. నీకోసం ఆ మాత్రం చెయ్యకపోతే మనం ప్రాణస్నేహితులం ఎలా అవుతాం? మొత్తం మీద నీ పెళ్లి సమస్య చాలా తేలిగ్గా పరిష్కారమైనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది"

మరుసటినెలలో చందన, ఆనంద్‌ల వివాహం నిశ్చయమైంది. మొదటి శుభలేఖలు ఇరువైపుల నుంచి సుధీర్‌కు వెళ్లాయి. సుధీర్ ఆనంద్‌తో "మీ వివాహానికి మూల కారణం నువ్వు గీసిన చందన ఆరాధ్యచిత్రం" అని స్నేహపూర్వకంగా అతని భుజం తట్టాడు. ★

వెంటాడే విస్ఫోటనం



విస్ఫోటనం నుండి విధ్వంసం దాకా
కవి: వై. శ్రీరాములు
పేజీలు: 156, వెల: 100/-
ప్రతులకు: వై. శ్రీరాములు, 12-257, సిక్స్ క్రాస్, సాయినగర్, అనంతపూర్, సెల్: 9247817167.

డి. శ్రీనాథరావుగారికి అంకితం ఇచ్చిన ఈ కవితాసంపుటిలోని దీర్ఘకవిత 'నేటి నిజం' పత్రికలో ప్రచురణైందే! ప్రపంచీకరణ ఫలాలు... పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం, హెచ్చుతగ్గులు మానసిక రుగ్మతలు, మార్కెట్ లాభాల "నెట్" వర్క్, కోట్లల్లో లాభాలు... కార్పొ"రేట్" సంస్కృతి, విశ్వాన్ని చాపలా చుట్టి వస్తున్న నేటి విపత్కర పరిస్థితుల్లో బుద్ధిజీవులైన కవులు, కళాకారులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు... శాస్త్రవేత్తలు... ప్రపంచీకరణ రక్కసిపై దృష్టిపెట్టి... దోపిడీ మూలాన్ని జాతికి చెప్పి... జాగృతం చేయకపోతే రాబోయే విధ్వంసాన్ని ఎవరూ... ఏ రూపంలోనూ ఆపలేరు. అదే ఆవేదనను శ్రీరాములుగారు 70 పేజీలకు పైగా పెద్ద వ్యాసం ప్రచురించారు. కార్పొరేట్ సంస్కృతి అంటే ఒక చేత్తో ఇచ్చి నీ చేతుల్లో ఉన్న సంపాదనంతా మరో వందచేతుల్తో లాక్కోవడమే కాకుండా సంపాదిస్తున్న వాటిపై వడ్డీతో సహా మళ్లీ తమ దగ్గరికే వచ్చే విధంగా బృహత్తర ప్రణాళికా ప్రపంచీకరణ రహస్యం. సంపాదన అనేది మనిషి ఆనందంతో ఉండేట్టు చేయాలి గానీ, నిరంతరం మనిషిని పీడించే, క్షోభించే దిశకు నెట్టివేయడం జరగకూడదు. ఇలా ఎన్నో విషయాలు... అంతర్జాతీయ టెర్రరిజం నుండి సామ్రాజ్యవాద ఆధిపత్యపోరు దాకా ఎన్నో అంశాలను వ్యాసంలో వై. శ్రీరాములుగారు చర్చించి... అర్థమయ్యేలా వివరింపజేశారు. ఈ దీర్ఘకవితను మనల్ని 85వ పేజీ నుండి... 156వ పేజీ దాకా ఏకబిగువున చదివింపజేశారు. ఈ దీర్ఘకవితలో ఎన్నో వెంటాడే వాక్యాలు... మనల్ని కదిలిస్తాయి. ఆలోచింపజేస్తాయి. వాడు విస్ఫోటనాల/ ఆయుధాల గని/ విచక్షణ కోల్పోయి/ విధ్వంసం మాత్రమే/ వాడు చేస్తున్న పని.

వివేకం నశించిన ఉన్మాదంతో/ వికృత ఆలోచనా రుధిర దాహంతో/ నేల నాలుగు చెరుగులా ఆనాడు సప్తసముద్రాల్ని/ అధిగమించిన నావలు/ ఈనాడు చుక్కాని చినిగి దిక్కుతోచక ఇసుక తుఫానులో/ ఇరుక్కుపోయిన శిలలు(పేజీ.120).

దేశానికే గాయమవుతున్నప్పుడు/ దేహాలన్నీ ఏకం కాక తప్పదు(పేజీ.122). ఇలా అర్థవంతమైన శబ్దవిన్యాసం, చక్కటి అభివ్యక్తితో ఈ కవితాసంపుటి ఆద్యంతం ఆలోచింపజేస్తుంది.

- తంగిరాల చక్రవర్తి

ఆలోచింపచేసే నవల

వేలాడిన మందారం (నవల) జ్వాలాముఖి,
వెల 60/-,
జ్వాలా ప్రచురణలు, 2-2-647/185/1ఎ, శారదా నగర్, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్.

దిగంబర కవులలో ఒకరైన జ్వాలాముఖి అసలుపేరు ఆకారం వీరవెల్లి రాఘవాచారి. విరసం ఆవిర్భవించాక జ్వాలాముఖి కవిగా కన్నా వక్తగా చాలా పేరు పొందాడు. అనర్గళమైన తన వాగ్ధాటి, విషయ పరిశీలన, అవగాహన, నిశితమైన అభివ్యక్తి అందుకు కారణాలు. తరిమెల నాగిరెడ్డి పంథాను విప్లవ రాజకీయాల్లో సరియైనదిగా సంభావించి, సాంస్కృతిక రంగంలో ఐక్యసంఘటన అవసరమని రచనలు చేసినవాడు. సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ మానవీయ కోణంలో శ్రామిక జన పక్షపాతి అయినవాడు. జ్వాలాముఖి వచనం శక్తివంతమైనది. జ్యోతి మాస పత్రిక అనుబంధ నవలగా వచ్చిన 'వేలాడిన మందారం' ఇతర మరికొన్ని రచనలు ఆయన మరణానంతరం నిఖిలేశ్వర్ వంటి మిత్రులు పూనుకొని జ్వాల ప్రచురణలుగా వెలువరించారు.

ఉరితీయబడిన వ్యక్తి శిరస్సుకు ప్రతీకగా వేలాడిన మందారాన్ని గ్రహించి ఉరి శిక్షలకు వ్యతిరేకంగా మానవీయ కోణంలో మలచిన నవల ఇది. విభిన్న సామాజిక నేపథ్యాల నుండి వచ్చిన ఉరిశిక్షకు సరైన మూడు పాత్రల జీవన చిత్రణంగా సాగుతుంది ఈ నవల. నేరమయ లోకంలో తమ ప్రమేయం లేకుండానే బందీలయ్యే అభాగ్యుల గురించి కదిలిపోయే కథనం చేశాడు జ్వాల. సికింద్రాబాద్ జైలు నేపథ్యంగా సాగే ఈ నవలలో ఏసుదాసు, స్వరాజ్యలక్ష్మి, ప్రకాశం ప్రధాన పాత్రలు. పిల్లల్ని బాలనేరస్తులుగా మార్చే రత్తయ్యను చంపిన కుర్రవాడిగా ఏసుదాసు, యవ్వనోద్రేకాల రాజశేఖరం వలలో పడి మోసపోయిన, స్త్రీ లోలుడైన ప్రియుడిని చంపి గర్భవతిగా జైలు పాలయిన స్వరాజ్య లక్ష్మి, డాక్టర్ వృత్తిలో వుండి భూస్వామ్యానికి వ్యతిరేకంగా సిద్ధాంతాల కోసం ఒక సంఘర్షణలో దొరకొడుకును చంపిన నేరంతో చెరసాల పాలయిన డాక్టర్ ప్రకాశంల జీవన గమనాలను వ్యవస్థలోని దురవస్థకు దర్పణంగా నిల్పి నేరము - శిక్ష - సమాజం వీటన్నింటి గురించిన ఆలోచనలనూ రేకెత్తిస్తాడు. జైలు అనుభవాల భిత్తికపై జ్వాలాముఖి అల్లుకున్న ఈ కథ వ్యవస్థకు శస్త్ర చికిత్స అవసరమని సూచించే ఖడ్గధార. క్రూరమైన సమాజం కవిని కవిగా కూడా అభివృద్ధి కానీయదనీ అతణ్ణి అల్లునిగా అవసరాల బానిసగా కుంచించి పారేసిన అతణ్ణి క్రాంతిదర్శిత్వం నుండి వేరు చేస్తుందనీ, అందుకే మాటల వ్యాపారిగా మారి అక్షరాల్ని అమ్ముకుని అస్తమిస్తాడనీ పాలకవర్గాలకనుగుణంగా సాహిత్య జగత్తు కూడా ఎలా అమ్ముడు పోతోందో వ్యక్తీకరిస్తాడు రచయిత.

"జీవితాలు స్వార్థం కుబుసాల్ని వదిలి సంఘం గురించి ఆలోచించాలి. ఆ క్రమంలోనే అవి మహాశక్తి శిబిరాలవుతాయి. దానికోసం కూడా మనిషి తన అల్పత్వంతో పోరాడాల్సి వుంటుంది. ప్రలోభాల్ని తప్పించుకోవాల్సివుంటుంది. విముక్తి మార్గానికి మనిషి మైలురాయిగా నిలవాల్సి వుంటుంది" అని ప్రబోధిస్తూ అంతపెద్ద యుద్ధం ప్రజలే చేయగలరనీ కవులు, రచయితలు, మేధావులు అనుకుంటున్నవారు ప్రజాచైతన్యం మీద పడిన దుమ్మును తొలగించాలనీ, భూమికోసం, భుక్తికోసం అంతిమంగా విముక్తికోసం జరిగే ప్రజల రాజ్యాధికార పోరాటమే విప్లవం. "అది సర్వనాశిని కాదు. సర్వరోగ నివారిణి" అని ఈ నవల ద్వారా జ్వాలాముఖి పాఠకులను క్రియాశీల ఆలోచనాపరులను చేస్తాడు.

ఏమి జన్మము ఏమి కర్మము/మాయా మోహం జీవన ధర్మం/తెలిసి కూడా తెలియకుంటిమి/ఎండమావుల పరుగిడచుంటిమి/అయ్యో అయ్యో అయ్యో అయ్యో/ఆశాపాశం కూల్చేనయ్యో/అని 'వేలాడిన మందారం' నవల ముగుస్తుంది.

- సుధామ

మధురఫలం మామిడి

వేసవి తనతోపాటు మామిడి పండ్లను వెంట తెస్తుంది. మామిడి పండ్ల రసాన్ని అలా జుర్రుతుంటే అబ్బ! ఆ అనుభూతి తెలియని వారుండరంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. అంతటి మజా ఏ పండు తినేప్పుడూ రాదేమో! మామిడి పండును మనకు ప్రకృతి అందించే అమృత ఫలమని చెప్పకోవచ్చు. పంచదార కన్నా తియ్యని ఆ రుచి ఎంతో మధురం. పండ్ల రారాజు మామిడి పండు. అంతేకాదు మామిడి చెట్టును శుభసూచకంగా భావిస్తారు. మరి ఆ తియ్యని మామిడి కబుర్లు చూద్దాం.

మామిడి పండ్లు వేడి చేస్తాయని కొందరు వాటిని తినడానికి భయపడుతుంటారు. కానీ ఏంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్న ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. విటమిన్లు, ఖనిజాలూ పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి పోషకాహారం. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గుండె ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయి. అంతేకాదు వీటిని ఆరగించడం వల్ల వయసు కూడా తక్కువగా కనబడుతుంది. ఏ పండులోనూ లేనంతగా మామిడి పండులో 'ఇ' విటమిన్ ఉంటుంది. ఇంకా ఎ, బి6, సి, కె విటమిన్లు కూడా ఈ పండ్లలో లభిస్తాయి. పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, కాపర్, ఇనుము, జింక్, పీచు పదార్థం కూడా మామిడి పండ్లలో లభిస్తాయి. ఒక మామిడి పండులో 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ కొలెస్టరాల్‌ను తగ్గించడమే కాకుండా జీర్ణశక్తిని పెంచుతుంది. అంతేకాదు తక్కువ క్యాలరీలు (ఒక మామిడి పండులో 135), ఎక్కువ నీరు ఉండడం వల్ల బరువు కూడా తగ్గుతారు.

ఒక రోజుకు కావలసిన సి విటమిన్‌లో 96 శాతం ఒక మామిడిపండులోనే లభిస్తుంది. దీనిలో లభించే సి విటమిన్ వల్ల గుండె జబ్బులు, కంటి వ్యాధులు, చర్మ వ్యాధులు వంటివి దరి చేరకుండా ఉంటాయి. వాటిలోని ఇ విటమిన్, బీటా కెరోటిన్‌లు శక్తివంతమైన ఏంటీఆక్సిడెంట్లుగా పనిచేసి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. కొన్ని రకాల క్యాన్సర్ రాకుండా కాపాడతాయి. వీటిలోని బి6 విటమిన్ స్త్రీలలో కిడ్నీల్లో రాళ్లు తయారవ్వకుండా చేస్తుంది. అంతేకాదు మెదడు కూడా చురుకుగా పనిచేసేందుకు దోహదపడుతుంది. మామిడి పండ్లలోని కె విటమిన్ రక్తం గడ్డ కట్టడాన్ని సాధారణం చేయడమే కాకుండా ఎముకలను పటిష్టం చేస్తుంది. రక్త నాళాలను పరిశుభ్రపరుస్తాయి. నరాలు, కండరాలు, గుండె రక్తనాళాలు సక్రమంగా పనిచేయడానికి ఉపయోగపడే మెగ్నీషియం కూడా మామిడిపండ్లలో లభిస్తుంది. రక్తపోటును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు సంబంధించిన వ్యాధులను అరికడుతుంది. అంతేకాదు బ్లడ్ షుగర్ ఉన్నవాళ్లకూ ఇవి పెద్దగా ప్రభావం చూపవు.

రకరకాలుగా...

మామిడి పండ్లను రకరకాలుగా తింటారు. మామిడి పండ్లతో జ్యూస్, సలాడ్ తయారు చేసుకుంటారు. వీటిని భోజనం అయిన తర్వాత కానీ, సాయంత్రం సమయాల్లోగానీ తీసుకుంటారు. మామిడి పండ్ల గుజ్జును పెరుగన్నంలో కలుపుకుని కూడా తింటారు. ఇంకా ఐస్‌క్రీమ్‌తోపాటుగా తింటారు. కేరళలో మామిడి పండ్లతో పన్నా లేదా పన్హా అనే చల్లని పానీయం చేసుకుంటారు. అక్కడి వారు పాలు లేదా పంచదారతో మామిడి గుజ్జును కలిపి చిక్కని జ్యూస్ (అమరాస్)ను తయారు చేసి బ్రెడ్‌తో తింటారు.

మామిడి వంటలు

పండ్లుగా ఉన్నప్పుడు ఎంతగా ఇష్టపడతారో పచ్చివాటితోనూ మామిడితో అంతే ఇష్టమైన వంటకాలను తయారుచేసుకోవచ్చు. పిందెలను కూడా వదలకుండా చిన్న చిన్న ముక్కలుగా కోసి వాటిమీద కొంచెం ఉప్పు, కారం జల్లి ఒక పక్క పళ్లు పులిసి పోతున్నా ఆ రుచిని ఎంజాయ్ చేయక మానరు. పుల్లటి మామిడితో పులిహోర భలే రుచిగా ఉంటుంది. అంతేకాదు వీటిని కొన్ని కూరగాయలతో కలిపి కూర కూడా చేస్తారు. వంకాయ లేదా అరటికాయలతో మామిడి కాంబినేషన్ కూర చాలా బాగుంటుంది. మామిడి ఊరగాయ సంగతి వేరే చెప్పక్కర్లేదేమో! సంవత్సరానికి సరిపడా పచ్చడి పెట్టుకుని జాడీకెక్కిస్తారు. కావలసినప్పుడల్లా మామిడి రుచిని ఎంజాయ్ చేస్తారు. రైతులు, శ్రామికులకు ఓ ఊరగాయ ముక్క లేకపోతే ఆ పూటకు ముద్ద దిగదు. మామిడి ఊరగాయకు అంతటి ప్రాముఖ్యత ఉంది.

ఈ పచ్చళ్లను వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆవకాయ పచ్చడి, మహారాష్ట్రలో మెత్-అంబ, కేరళలో మంగ పచ్చడి, తమిళనాడులో తొక్కు మంగ పచ్చడి అంటారు. కొంతమంది పచ్చి మామిడి ముక్కలకు ఉప్పు, ఎండు కారం కలిపి నిల్వ ఉంచుకుంటారు. దాన్ని హిందీలో ఆచార్, కన్నడలో ఉప్పినకాయి, తెలుగులో ఊరగాయ, తమిళంలో ఊర్గా, మలయాళంలో ఉప్పిల్ ఇత్తాతు అంటారు. కేరళలో మామిడికాయలతో మాంబజ కలాన్ అనే కూరను వండుకుంటారు.

శుభకార్యాల్లోనూ...

పెళ్లిళ్లు, పేరంటాలు... ఇలా ఏ శుభకార్యమైనా మామిడి తోరణాలు లేకుండా జరగదు. పండుగ సమయాల్లో గుమ్మాలు పచ్చగా మామిడి ఆకులతో కళకళలాడుతుంటాయి. తెలుగు నూతన సంవత్సరాది పండుగ ఉగాది సందర్భంగా చేసే పచ్చడిలో మామిడికి ఉన్న విశిష్టత మరే పండుకూ లేదు. మామిడి పూతను సరస్వతీ దేవి పూజలో ఉపయోగిస్తారు. విజయానికి చిహ్నంగా వినాయకుడు మామిడి పండును పట్టుకుని ఉంటాడని విశ్వసిస్తుంటారు.

జాతీయ పండు

భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఫిలిప్పైన్స్ దేశాల జాతీయ పండు మామిడి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు వేయికి పైగా రకాల మామిడి పండ్లు ఉన్నాయి.

ఎలాంటివి కొనాలి ?

పండిపోయిన పండ్లను కొంటే అవి త్వరగా పాడవుతాయి. అందుకే మామిడి పండ్లను కొంచెం గట్టిగా ఉన్నప్పుడే కొనాలి. సాధారణ ఉష్ణోగ్రతలో ఉంచితే వారం రోజులకు పండుతాయి. త్వరగా పండాలంటే పేపర్ సంచిలో ఉంచాలి. ★

మ్యాంగో సలాడ్

కావలసిన వస్తువులు

మామిడి పండు ముక్కలు - 1 కప్పు

ఆకుపచ్చని ద్రాక్ష - పావు కప్పు

ఆపిల్ ముక్కలు - పావు కప్పు

పుల్లటి పెరుగు - అర కప్పు

ఉప్పు - చిటికెడు

తేనె - ఒక టేబుల్ స్పూను

అక్రోటు పప్పు - అరకప్పు

తయారుచేసే విధానం

మామిడి, ఆపిల్ పండ్లను శుభ్రంగా కడిగి తొక్క తీయాలి. తర్వాత మామిడి, ఆపిల్‌లను చిన్న చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఇప్పుడు వెడల్పాటి గిన్నెలో పెరుగు, తేనె, ఉప్పు కలపాలి. తర్వాత దానిలో పండ్ల ముక్కలను,ద్రాక్ష పళ్లను, అక్రోటు పప్పును కలపాలి. అంతే మ్యాంగో సలాడ్ తయారైనట్టే. కావాలంటే కాసేపు ఫ్రిజ్‌లో పెట్టుకుని లేదంటే అలాగే తినొచ్చు.



క్యాండిల్ హోల్డర్

హాయ్ నేస్తాలూ! వేసవిలో కరెంటుకోత ఎక్కువగా ఉంటుంది కదా. కరెంటు పోయినప్పుడల్లా క్యాండిల్ వెలిగించి ఎక్కడ పడితే అక్కడ పెడుతుంటాం. అలా పెట్టినప్పుడేమౌతుంది? ఆ క్యాండిల్ పెట్టిన దగ్గర అది కరిగి అతుక్కుపోతుంది. మరి అలాంటి బెడద లేకండా ఇవాళ మనం క్యాండిల్ హోల్డర్‌ను తయారుచేద్దామా?

కావలసిన వస్తువులు

బొమ్మలో చూపిన విధంగా కొవ్వొత్తి పట్టే చిన్న సీసా
- గట్టి అట్ట
- కాగితం
- పెన్సిల్
- కత్తెర
- టేపు
- గోళ్ల రంగు
- ఉప్పు
- రిబ్బన్



తయారుచేసేవిధానం

ముందుగా గట్టి అట్ట మీద కాగితంతో హృదయాకారం లేదా మీకిష్టమైన ఆకారాన్ని గీయండి. అది మీ సీసా మీద పట్టేలాగా చూసుకోవాలి మరి. ఇప్పుడు దాన్ని సీసా మీద అంటించాలి. ఇప్పుడు దానికి లోపలి భాగంలో కాగితం మీద ఉన్న ఆకారానికి మీకిష్టమైన గోళ్ల రంగు వేయండి. తరువాత అది ఎండిపోకముందే దానిమీద ఉప్పు చల్లితే చక్కగా మెరుస్తూ ఉంటుంది. అది పూర్తిగా ఎండే విధంగా చూడాలి. తరువాత సీసాపైన అంటించిన కాగితాన్ని తీసేయాలి. ఇప్పుడు సీసా మూతి పైభాగాన మీకిష్టమైన రంగు రిబ్బన్‌ను చుట్టండి. తరువాత కొవ్వొత్తిని సీసాలో పెట్టండి. అంతే క్యాండిల్ స్టాండ్ రెడీ. ఇలా మీకిష్టమైనన్ని తయారుచేసుకుని కరెంటు పోయినప్పుడు పెట్టుకోవచ్చు. ఐడియా బావుందా!

ఫన్ క్విజ్

ఏమయ్యాయి?

ఒకతను బ్యాంకు నుంచి 300 రూపాయలు డ్రా చేశాడు. వాటిని జాగ్రత్తగా తన ప్యాంటు జేబులో పెట్టుకున్నాడు. ఆ రోజు మొత్తంలో 23 రూపాయలు ఖర్చు పెట్టాడు. మరుసటి రోజు ఉదయం బయటికి వెళ్తున్నప్పుడు ప్యాంటు జేబులోంచి డబ్బులు తీసుకుని చూస్తే అందులో 10 రూపాయలు మాత్రమే ఉన్నాయి. ఎవరూ తీయలేదు. అతనూ పోగొట్టుకోలేదు. ఎవ్వరికీ ఇవ్వలేదు. మరి మిగిలిన డబ్బులు ఏమయ్యాయో చెప్పగలరా?

కొమ్మను తేవడమెలా?

ఒక పక్షి ఓ చెట్టు కొమ్మ మీద కూర్చుంది. అయితే ఆ పక్షిని ఏ మాత్రం డిస్టర్బ్ చేయకుండా కొమ్మను తీసుకురాగలవా? అని నా స్నేహితురాలు పందెం వేసింది. పక్షిని కదిలించకుండా కొమ్మను తీసుకువచ్చి పందెంలో గెల్చాను. ఎలా?

వీరివీరి గుమ్మడి పండు వీరి పేరేమి?

నేస్తాలూ... ఈ ఫొటోలో వున్నది ఎవరో తెలుసా! ఏంటి? ఎవరో చిన్న పాప అని ఆలోచిస్తున్నారా? అయితే ఇక్కడుంది పాప కాదు. ఈ పెద్దమనిషి పెద్దయ్యాక ప్రపంచాన్నే గడగడలాడించాడు. ఎవరో గుర్తొచ్చారా? తెలీకపోతే పుస్తకం తిప్పి చూడండి. ఎవరో తెలిసిపోతుంది.



పి. సృష్టి
ఆక్స్‌ఫర్డ్ స్కూల్,
పిడుగురాళ్ల,
గుంటూరు.

పి. హారిక,
అరవింద హైస్కూల్,
తాడేపల్లి,
గుంటూరు.

హ్హ...హ్హ

పింకీ

కాసేపు పాపను బయటికి తీసుకువెళ్లమని వెంకటప్పతో ఆయన భార్య చెప్పింది. సరేనని ఆయన పాపను వాకర్‌లో వేసి తిప్పుతున్నాడు.

భార్య: ఏమండీ! ఏంటి మీరు చేస్తున్న పని?

భర్త: ఏమైంది? పాప హాయిగా ఆడుకుంటోందిగా. ఇంకేంటి?

భార్య: అయ్యో! మీరు బయటికి తీసుకెళ్లింది పింకీని కాదు. దాని బొమ్మను!

ఎన్ని కిలోమీటర్లు?

పెట్రోల్ పోసే మనిషి: ఈ కారు చాలా నాణ్యమైంది కదా సార్. ఒక లీటరుకు ఎన్ని కిలోమీటర్లు వెళ్తారు?

కస్టమర్: నేనైతే ఒక లీటరుకు రెండు మూడు కిలోమీటర్లే వెళ్తాను. మా అబ్బాయైతే 20 కిలోమీటర్లు వెళ్తాడు.

లైసెన్స్

కారులో స్పీడుగా వెళ్తున్న రాజును పోలీసు ఆఫీసరు ఆపాడు.

పోలీసు ఆఫీసరు: నీ లైసెన్సు చూపించు.

రాజు: నిన్న మీరే నా లైసెన్సు తీసుకున్నారు. ఇవాళ నా లైసెన్సు చూపించమని అడిగితే చూపించేదెలా?

తెలుగులో...
హెల్మెట్

చిన్నారులూ! వారం వారం మేం ఒక ఆంగ్ల పదం ఇచ్చి తెలుగులో చెప్పమంటున్నాం కదా. కొంచెం కష్టంగా వుంటోందా? అయినా అప్పుడప్పుడూ డిక్షనరీ తీస్తుంటే కొన్నిటికి తెలుగులో అర్థాలు తెలుస్తుంటాయి. మరి ఇవాళ మీరు అర్థం చెప్పాల్సిన ఇంగ్లీషు పదం... హెల్మెట్ (helmet) ద్విచక్ర వాహనం మీద బయటికెళ్లాలంటే ఇది తప్పని సరిగా ధరించాలి. లేకపోతే ఫైను తప్పదు. మరి దాన్ని తెలుగులో ఏమంటారో చెప్పండి.

[illegible]

ఐస్ ముక్క

హాయ్ పిల్లలూ! ఇవాళ మనమొక మ్యాజిక్ చూద్దామా? మ్యాజిక్ అనగానే మీ మొహాలు సంతోషంతో వెలిగిపోతున్నాయి కదా. ఇంతకీ అదేంటంటే ఐసును మనం కత్తిరించకుండానే రెండు ముక్కలు చేయాలి. అదెలా అనుకుంటున్నారు కదా. మీరే చదవండి.

కావలసిన వస్తువులు

మంచు ముక్క
రెండు చివర్లా చిన్నపాటి బరువు కట్టిన సన్నని వైరు
గిన్నె
ట్రే

ఎలా చేయాలి?

ముందుగా ట్రేలో గిన్నెను బోర్లా ఉంచండి. దాని మీద మంచు ముక్కను పెట్టండి. ఇప్పుడు బరువులు వేళ్లాడేట్టుగా వైరును ఆ మంచు మీద పెట్టాలి. ఐదు నిమిషాల తర్వాత చూడండి. ఆ వైరు పెట్టిన చోట మంచు త్వరగా కరిగిపోయి అది రెండు ముక్కలుగా విడిపోతుంది.

ఏలా జరుగుతుంది?

వైరుకు బరువులు కట్టడం వల్ల అవి మంచు మీద వత్తిడిని కలిగిస్తాయి. దీనివల్ల ఆ వైరు కింద మంచు త్వరగా కరిగిపోతుంది. స్కేటింగ్‌లోనూ ఇదే జరుగుతుంది. స్కేటర్ అడుగున వుండే బ్లేడ్ల వత్తిడి వల్ల మంచు కరిగి అవి త్వరగా కదులుతాయి.



మాటల కోట

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి



అడ్డం

1. క్రీడ... విమర్శల పాలయిన రియల్ షో కూడా (2)
2. విశ్వకవి 'శాంతినికేతన్' స్థానమిది (4)
6. పాలను విరగ్గొట్టుకుని ఉదయించే తీపి పాకం (4)
7. ఎక్కడయినా సరేగానీ... వంగతోట కాడ మాత్రం ఈ చుట్టరికం వద్దు (2)
8. పన్నెండు (3)
10. తిరగబడి ఈత కొడుతోన్న పక్షి (2)
11. కంటికి కన్పించని ఇది ఎవరి కోసమూ ఆగదు. అన్నట్లు పత్రికల్లో ఇది కనపడుతుంది (2)
12. కృష్ణ లుంగీకట్టి ...... మల్లిగాడయ్యాడు (4)
14. ము...ము.... ము.... అటునుంచి ఇటు (2)
16. ఏకకణజీవి (3)
17. ఇది పట్టిందంటే ఫర్నిచరయినా, పుస్తకాలయినా నుసే (2)
20. రుక్మిణిని ప్రేమగా పిలవండి (2)
21. మెడకాయ మీద పది తలలున్నవాడు (5)
22. ముందొచ్చిన వీటికన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి అని తెలుగు సామెత (3)

నిలువు

1. మెట్రిక్ కొలమానానికి ముందు మన పెద్దలది మైళ్ల లెక్క, మైలు కంటే పెద్దది... (3)
2. .... కానిది. విలువయినది. మహాకవి మహత్తర విశ్లేషణ (2)
3. గుండ్రం కాదు. మరొకటి. కింద నుంచి పైకి పోయింది (2)
4. సైనికులు రోజూ చేసేది (3)
5. వేడివేడన్నం, కమ్మని నెయ్యి, కడుముద్ద పప్పుతో ఈ పచ్చడి కలుపుకు తింటే సామిరంగా! (4)
6. తాంబూలం పాత ప్రయోగం, ఇప్పుడు ఉత్తరాది పిలుపు (2)
9. లక్షల కోట్ల బడ్జెట్ అయినా పూర్తికాని యగ్నం (4)
10. రేడియో మామయ్య, అక్కయ్య ఒకనాటి ప్రచురణ (2)
11. ప్రపంచపోలీసు. పాపం గజిబిజి అయ్యాడు (4)
13. గురజాడ దిద్దిన తొలి తెనుగింటి కథనం (4)
15. పేద్ద వర్షం పడితే ముంచేస్తుందిది (3)
17. ఉష్ణరక్త కాసారమని శ్రీశ్రీ ప్రయోగమనుకోండి. మనూళ్లో పిలిచే వికృతి (3)
18. ఉకారం ఎగిరిపోయిన వ్యవసాయ పని (3)
19. ఇది కుదిరితేనే అరిసెలు, బూరెలకు చవులూరించే రుచి (2)

250 జతల కవలలు!

కేరళ రాష్ట్రంలో కొదిన్‌హి అనే గ్రామముంది. 6 సంవత్సరాల నుండి అక్కడ 250 మంది కవలలు రిజిస్టర్ జరిగింది! ఒక్క 2008లోనే 15 జతల కవలలు పుట్టారు. ఈ విషయమై డాక్టర్ కృష్టన్ శ్రిబిజు అధ్యయనం చేస్తున్నారు. రిజిస్టర్ అయిన వారు, కాని వారు మొత్తం 300 నుండి 350 వరకు కవలలున్నారని ఆయన చెప్తున్నారు. మూడు తరాలకు ముందు నుంచి అక్కడ కవలలు ఎక్కువగా పుడుతున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఈ కవలలకు ఎటువంటి అంగవైకల్యం లేకపోవడంతో ఇది కాలుష్య ప్రభావం కాదని డాక్టర్ కృష్ణన్ చెప్పారు. కొదిన్‌హి గ్రామస్తుల ఆహారం వల్లే ఇలా కవలలు పుట్టడానికి కారణమని తన అభిప్రాయాన్ని తెలిపారు. అదే గనక నిరూపణ అయితే వంధ్యత్వం గల వారికి చికిత్స చేయడం సులభమౌతుందని ఆయన అంటున్నారు.



కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: క్రిష్ణవేణి
చదువు: 3వ తరగతి
వయస్సు: 9 సం॥
స్కూలు: శ్రీ విజయ పబ్లిక్ స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పేపర్ చదవడం, కలం స్నేహం చేయడం
చిరునామా: క్రిష్ణవేణి
బసంతి, చీలపల్లి (గ్రా), మునిపల్లి (మం), మెదక్.

పేరు: ఆలూరు రాజా
చదువు: 10వ తరగతి
వయస్సు: 16సం॥
స్కూలు: జడ్.పి.పి.స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పేపర్ చదవడం, టీవీ చూడడం
చిరునామా: ఆలూరు రాజా
సన్నాఫ్ : ఎ. తిరుపాలు
పొట్టేపాలెం, నెల్లూరు.

పేరు: సిహెచ్.నాగరాజు
చదువు: 3వ తరగతి
వయస్సు: 10 సం॥
స్కూలు: శ్రీ విజయ పబ్లిక్ స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, టీవీ చూడడం
చిరునామా: సిహెచ్.నాగరాజు
సన్నాఫ్ : రాములు, గార్లపల్లి, మునిపల్లి (మం), మెదక్.

పేరు: కె.సుధాకర్
చదువు: 3వ తరగతి
వయస్సు: 9సం॥
స్కూలు: శ్రీ విజయ పబ్లిక్ స్కూల్
లక్ష్యం: పోలీస్ ఆఫీసర్ కావడం
హాబీలు: క్రికెట్, కబడ్డీ ఆడడం, చదవడం, కలంస్నేహం చేయడం
చిరునామా: కె.సుధాకర్
సన్నాఫ్ : మల్లేశం, గార్లపల్లి, మునిపల్లి (మం), మెదక్.

పేరు: పి.ఎం.విజయ
చదువు: 5వ తరగతి
వయస్సు: 9సం॥
స్కూలు: శ్రీ విజయ పబ్లిక్ స్కూల్
లక్ష్యం : ఐ.పి.ఎస్ ఆఫీసర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, పేపర్ చదవడం
చిరునామా: పి.ఎం.విజయ
డాటరాఫ్: యాదయ్య, తాటిపల్లి(గ్రా), మునిపల్లి, మెదక్.

పేరు: ఎస్. సంగమేశ్వర్
చదువు: 4వ తరగతి
వయస్సు: 10సం॥
స్కూలు: శ్రీ విజయ పబ్లిక్ స్కూల్
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: పేపర్ చదవడం, కలంస్నేహం చేయడం
చిరునామా: ఎస్. సంగమేశ్వర్
సన్నాఫ్ : ప్రభాకర్, చీలపల్లి (గ్రా), మునిపల్లి, మెదక్.




కేశాలంకరణ ఇలాగా!

పూర్వం జడ అందంగా వేసుకోవాలంటే జుట్టున్నవాళ్లకే సాధ్యమయ్యేది. తర్వాత్తర్వాత సవరాలొచ్చాయనుకోండి. పొడవు జుట్టు లేనివారు తెగ బాధ పడిపోయేవారు కూడా. అందుకే 'జుట్టున్నమ్మ ఎన్ని శిగలైనా వేసుకోవచ్చు' అనే సామెత కూడా వాడుకలో ఉండేది. మరో విషయమేంటంటే ఇదివరలో మగవాళ్లు కేశాలను ఇంతగా అలంకరించుకునేవారు కాదు. కానీ ఇప్పుడు వారూ జుట్టు అలంకరణలో మహిళలతో పోటీ పడుతున్నారు. అందుకు నిదర్శనాలే ఈ ఫొటోలు.

అయినా ఏంటీ 'అరంగుండు వేషాలు! బుద్ధిగా దువ్వుకోక' అనిపిస్తోందా? ఏం చేస్తాం ఎవరి పిచ్చి వారికానందం. ఏదో విధంగా ఎదుటివారిని ఆకర్షించాలనో, తాము మిగతావారి కంటే భిన్నంగా కనిపించాలనో ఏవేవో ప్రయోగాలు చేస్తుంటారు కొందరు. అందులో హెయిర్ స్టయిల్ ఒకటి కాబోలు! మొన్నటి వరకు జుట్టుకు రకరకాల రంగులు పులుముకుని చీకేసిన టెంకాయల్లాంటి తలకాయలతో కనిపించారు. ఇప్పుడు తల మీద ఉన్న ఆ కొంచెం జుట్టును రకరకాల డిజైన్లలో గీకించుకుంటున్నారు. తమకు నచ్చిన, తాము మెచ్చిన వారి మొహాలు, గుర్తులు, ఆకారాలు, టోపీలు... ఇలా ఏవి నచ్చితే వాటిని తమ బుర్రల మీద వేయించుకుని ఆనందపడుతున్నారు. అదే స్టయిల్ అని మురిసిపోతున్నారు. 'బాహ్య సౌందర్యం కన్నా అంత: సౌందర్యం మిన్న' అని ఎప్పుడు తెలుసుకుంటారో పాపం ఈ వెర్రి జనాలు.